Follow: @ANNTELUGU
07-03-2026
ANN తెలుగు
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్  సంపుటి- 23  సంచిక- 69  పేజీలు-08  వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI  REGISTERED NUMBER: APTEL/2003/09316  WWW.EPAPER.MAHAADAILY.COM




## ఐ అండ్ పీఆర్ కార్యాలయంలో ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**హాజరైన స్పెషల్ కమిషనర్ ప్రియాంక**


హైదరాబాద్, మహా : జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తొలిరోజు మాసాబ్ ట్యాంక్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పరిసరాలను కార్యాలయంలోని ప్రతి సెక్షన్ ను ప్రియాంక తనిఖీ చేసారు. అనంతరం అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి సెక్షన్ లో ఉన్న ఫైళ్లను సక్రమంగా పరిశుభ్రంగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నిర్దేశించిన కాలం అనంతరం పాత వార్షిక ఫైళ్లను స్టోర్ రూమ్ లో క్రమపద్ధతి లో భద్రపరచాలని తెలిపారు. బీరువాలు డెసక్ లలో రన్నింగ్ ఫైల్స్ మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు సెక్షన్ ఉద్యోగులు గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు,అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ వి. రాధా కిషన్ ఆర్ఐలు జె. రాములు, పి. జయరాం మూర్తి, ఉప సంచాలకులు యం. మధు సూదన్, వై. వెంకటేశ్వర్లు, ఎస్.ఎ, హష్మి, రాజరెడ్డి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**టాప్ న్యూస్**



### క్యూబా సంగతి చూస్తా...
- ట్రంప్ హెచ్చరిక
- అనుకున్న దానికంటే వేగంగా ఇరాన్‌పై దాడులు

02



### సీఎంగా నారా లోకేశ్
- ఉగాది తర్వాత ముహూర్తం
- ఉపప్రధానిగా బాబు

02



### తమిళనాడు ఎన్నికల బరిలో త్రిష?
- చెన్నై సిటీ నుండి పోటీ చేస్తుంది ప్రచారం

02



# దుబాయిపై బాంబులు

## బంకర్లలోకి ప్రజలు.. హై అలర్ట్ జారీ

- యుద్ధభయం.. ఒక్కరోజులో దుబాయిని వీడిన 30 వేల మంది
- దుబాయ్‌లో నిత్యావసరాల కొరత తీవ్రం.. రంజాన్ మాసంలో కష్టాలు
- కువైట్ పై ఆగని దాడులు.. యుఏఈపై 109 డ్రోన్లు, 9 బాలిస్టిక్ క్షిపణిలతో దాడి
- క్షిపణులు, బాంబులు, డ్రోన్ల దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా
- 100 గంటల్లో ఇరాన్‌లోని 750కిపైగా ప్రాంతాలపై ఇజ్రాయెల్-అమెరికా బాంబుల వర్షం

**మహా నెట్ వర్క్ :** దుబాయ్.. ఇపుడు ఇరాన్ దాడులతో షేకవుతోంది. దుబాయిలో ప్రభుత్వం హైఅలర్డ్ జారీ చేసింది. క్షిపణి దాడులు జరగవచ్చని ప్రమాద హెచ్చరికలు జారీచేసింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, జనం బంకర్లలో తలదాచుకోవాలని సూచించింది. యుఏఈపై ఇరాన్ విరుచుకుపడుతోంది. 109 డ్రోన్లు, 9 బాలిస్టిక్ క్షిపణిలతో దాడి చేయగా, దాడులను విజయవంతంగా తిప్పికొట్టినట్లు ప్రకటన యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కువైట్‌పై దాడులు ఆగడం లేదు. కువైట్‌లోని అమెరికా ఎయిర్ బేస్‌లపై ఇరాన్ దాడి చేస్తోంది. శుక్రవారం కూడా దాడులు కొనసాగాయి.

వివరాలు 2లో

# సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

## సింగరేణి ఉద్యోగి కుమార్తెకు జాతీయస్థాయిలో 55వ ర్యాంకు

- సివిల్స్ ఫలితాల్లో అనూజ్ అగ్నిహోత్రికి మొదటి ర్యాంకు
- తెలంగాణకు చెందిన 20మందికి ర్యాంకులు
- రాజీవ్ సివిల్ అభయహస్తం సహాయం పొందిన వారిలో 20మంది సివిల్స్ కు సెలెక్ట్
- అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాష్ట్రానికే గర్వకారణం - టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్, మహా :**ఆలిండియా సర్వీసుల్లో నియామకాల కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్స్ 2025 తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు యూపీఎస్సీ ఫలితాలను శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఇందులో అనూజ్ అగ్నిహోత్రికి మొదటి ర్యాంకు లభించింది. తాజా ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 30మంది ప్రతిభ చూపారు. రాజీవ్ సివిల్ అభయహస్తం పథకం లబ్దిదారుల్లో 20మంది ఎంపిక కావడం రికార్డు.

### తెలుగు తేజాలు

55వ ర్యాంకు సృజన 193వ ర్యాంకు డీఎస్‌కే ప్రచేత్ , 259వ ర్యాంకు ఎస్ వర్షిత్ రెడ్డి, 297వ ర్యాంకు ఎం.పవన్‌కుమార్ రెడ్డి, 541వ ర్యాంకు వెలిమినేటి విక్రమసింహారెడ్డి , 573వ ర్యాంకు గుమ్మల శ్వేత, 640వ ర్యాంకుపల్లి ప్రమోద్ విష్ణు, 682వ ర్యాంకుగుమ్మల విజయసింహారెడ్డి, 738వ ర్యాంకుపోతు పురెడ్డి భార్గవ్, 748వ ర్యాంకు పుడారి రాహుల్, 768వ ర్యాంకు కుమ్మరి శ్రవణ్‌కుమార్, 786వ ర్యాంకుఅనిరుధ్ కత్తిమాని, 806వ ర్యాంకుకోరపోతుల శ్రీకర్‌రాజు, 823వ ర్యాంకు ఇస్లావత్ శ్రీరామ్ హర్ష, 908వ ర్యాంకు కట్టా ప్రత్యూష, 920వ ర్యాంకు గోగుల రాజశేఖర్, 939వ ర్యాంకు గుగులోతు జితేందర్ నాయక్ ఉన్నారు.




రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న వారిలో 20 మంది ఎంపిక

20 మందిలో సృజన(55వ ర్యాంకు), తరుణ్ తేజ(123వ ర్యాంకు), లక్ష్మీరచన(178), వెంకటేష్‌ప్రసాద్ సాగర్(358), కౌశిక్(399), ప్రీతి(468), విక్రం(472), విక్రమ్‌సింహారెడ్డి(541), ఆశిష్ అనిశెట్టి(676), విజయసింహారెడ్డి(682), అంగరాజు నవీన్(715),రాహుల్(748),శ్రవణ్ కుమార్(768), ప్రవీణ్(793), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష(823), బానోత్ భరత్ కుమార్(900), ప్రత్యూష కట్టా(908),

మిగతా 2లో

**యూపీఎస్ సీ**
- సివిల్స్ ఫలితాలు విడుదల
- అనూజ్ అగ్నిహోత్రి టాపర్

02



## రెండు దశాబ్దాలు సీఎం కుర్చీని మడతపెట్టి..

### నితీష్.. బిహార్ కా షేర్

భారత రాజకీయాల్లో వెరీ స్పెషల్

తను వదిలేసేదాకా.. కుర్చీ వదల్లే

పదిసార్లు సీఎం.. నాలుగు సభల్లో ప్రవేశం

దేశ రాజకీయాల్లో అరుదైన రికార్డు .. 75 ఏండ్ల తర్వాత స్టేట్ పాలిటిక్స్ కు గుడ్ బై

ప్రత్యేక కథనం 4లో

# మూసీ చుట్టూ నైట్ టూరిజం

### అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు.. బుల్లెట్ ట్రెయిన్ హబ్‌గా శంషాబాద్
### ట్రంప్.. ఎలన్ మస్క్ సంస్థలు ఇక్కడకు రాబోతున్నాయి
### మూసీ నిర్వాసితులను ఆదుకునే బాధ్యత నాది.. కొత్వాలగూడలో సీఎం రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి, మహా :** మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. "నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలి. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### మూసీ నిర్వాసితులను ఆదుకునే బాధ్యత నాది

హైదరాబాద్ ను సుందరమైన, పరిశుభ్రమైన, అహ్లాదరకమైన నగరంగా మారుస్తాం. ఈ క్రమంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగనివ్వను. ఎవరినీ అనాథలుగా వదిలేయను. పేదలు మూసీ కంపులో బతకాలని గత పాలకులు కోరుకున్నారు. వారిని ఆత్మగౌరవంతో, పరిశుభ్రమైన వాతావరణంలో బతికేలా చేస్తామని మేం చెబుతున్నాం. మేం మంచి చేయలేదు కాబట్టి, మీరు కూడా మంచి చేయడానికి వీలులేదు అన్నట్టుగా బీఆర్ఎస్ తీరు ఉంది. అభివృద్ధి, సంక్షేమంలో రాజీ లేదు. మూసీ నిర్వాసితులను ఆదుకునే బాధ్యత నాది. హైదరాబాద్ మహానగరాన్ని ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చడానికి అందరు కలిసి రావాలి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### అహ్మదాబాద్ సబర్మతి లాగే..

అహ్మదాబాద్‌లో సబర్మతీ నది రివర్ ఫ్రంట్ , ఢిల్లీలో యమునా రివర్‌ఫ్రంట్ , ఉత్తరప్రదేశ్‌లో గంగానది రివర్ ఫ్రంట్ ఎలాగైతే అభివృద్ధి చేశారో, హైదరాబాద్‌లో మూసీనది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నాం. దీని చుట్టూ రాత్రి పూట వ్యాపారాలు చేసుకునే ఏర్పాట్లు చేస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

మిగతా 2లో

# మహిళా కాంగ్రెస్ చీఫ్ గా ఎర్రబెల్లి స్వర్ణ

### ఉత్తర్వులు జారీ చేసిన కేసీ వేణుగోపాల్
### రేసులో అనేకమంది.. అనూహ్యంగా స్వర్ణకు ఛాన్స్



**హైదరాబాద్, మహా :** తెలంగాణ మహిళా కాంగ్రెస్ చీఫ్ గా ఎర్రబెల్లి స్వర్ణను కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది. శుక్రవారం సాయంత్రం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రబెల్లి స్వర్ణ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా అనేక పదవులను నిర్వహించారు. గతంలో ఆమె 2005 నుంచి 2010 వరకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. పీసీసీలో సుదీర్ఘకాలం అనేక పదవుల్లో ఎర్రబెల్లి స్వర్ణ కొనసాగారు. నన్నపనేని రాజకుమారి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2014లో ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ వెస్ట్ నుంచి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. భారత్ జోడో యాత్ర, 2022లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాదయాత్ర, 2022 మరియు 2023లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. 2025లో టీపీసీసీ కార్యదర్శిగా, 2023 నుంచి 2025 వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు నిర్వహించారు. ఎర్రబెల్లి స్వర్ణ నియామకంతో ఓరుగల్లుకు మరో కీలక పదవి లభించినట్లయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ పదవి దక్కగా, ఇపుడు స్వర్ణకు మహిళా కాంగ్రెస్ చీఫ్ పదవి దక్కడంతో వరంగల్ కు కాంగ్రెస్ ప్రాధాన్యమిచ్చినట్లయింది.

### అనేకమంది ఆశావహులు

మహిళా కాంగ్రెస్ చీఫ్ రేసులో పదవిని అనేకమందిని ఆశించారు. అనూహ్యంగా ఇపుడు ఎర్రబెల్లి స్వర్ణకు దక్కింది. గతంలో సరితా తిరుపతయ్య, పారిజాత నర్సింహారెడ్డి, రవళిరెడ్డి, బొజ్జాసంధ్యా రెడ్డి తో పాటు అనేక మంది ఆశించినా హైకమాండ్ సీనియారిటీ, జిల్లాల ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంది. మహిళా కాంగ్రెస్ చీఫ్‌గా ఐదేళ్ళు పనిచేసిన సునితా రావుకు ఇపుడు ఏ పదవినిస్తారో చూడాలి.

## మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి దేశానికి విముక్తి
**- అమిత్ షా**

వివరాలు 8లో

## అప్పుడు వైఎస్.. ఇప్పుడు రేవంత్

వివరాలు 2లో

# దుబాయిపై బాంబులు

**మహా నెట్ వర్క్**

దుబాయ్.. ఇపుడు ఇరాన్ దాడులతో షేకవుతోంది. దుబాయిలో ప్రభుత్వం హైఅలర్ట్ జారీ చేసింది. క్షిపణి దాడులు జరగవచ్చని ప్రమాద హెచ్చరికలు జారీచేసింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, జనం బంకర్లలో తలదాచుకోవాలని సూచించింది. యుఏఈపై ఇరాన్ విరుచుకుపడుతోంది. 109 డ్రోన్లు, 9 బాలిస్టిక్ క్షిపణిలతో దాడి చేయగా, దాడులను విజయవంతంగా తిప్పికొట్టినట్లు ప్రకటన యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కువైట్ పై దాడులు ఆగడం లేదు. కువైట్ లోని అమెరికా ఎయిర్ బేస్ లపై ఇరాన్ దాడి చేస్తోంది. శుక్రవారం కూడా దాడులు కొనసాగాయి. మిస్సైల్ స్ తో ఎయిర్ బేస్ లపై దాడి చేయగా, దాడి వివరాలను కువైట్ ప్రకటించింది. క్షిపణులు, బాంబులు, డ్రోన్ల దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. 100 గంటల్లో ఇరాన్ లోని 750కిపైగా ప్రాంతాలపై ఇజ్రాయెల్ అమెరికా బాంబుల వర్షం కురిపించడం యుద్ధ తీవ్రతకు అద్దం పడుతోంది.

**ఒక్కరోజులు 30 వేల మంది దుబాయ్ ఖాళీ**

యుద్ధ భయంతో లగ్జరీ లైఫ్ కోసం దుబాయ్ వెళ్ళిన వారు అయ్యబాబోయ్ అంటూ ఖాళీచేసేస్తున్నారు. శుక్రవారం ఒక్కరోజులోనే 30 వేల మంది ఖాళీ చేశారు. గురువారం 30 వేల మంది దుబాయి వీడినట్లు, ప్రయాణికుల వివరాలు దుబాయి ఎమిరేట్స్ ప్రకటించింది. యుద్ధం ఎఫెక్ట్ తో దుబాయ్ లో నిత్యావసరాల కొరత ఏర్పడింది. ఇరాన్ దాడుల నేపథ్యంలో దుబాయిలో పండ్ల కొరత బాగా ఉంది. పండ్లతో పాటు కూరగాయల కొరత ఉన్నట్లు బోర్డులు పెట్టారు. కస్టమర్లకు 2,3 కిలోలు మాత్రమే సూపర్ మార్కెట్లు ఇస్తున్నాయి. రంజాన్ మాసం కావడంతో పండ్లు తప్పనిసరి కాగా, పండ్ల కొరత ఉండడంతో దుబాయి వాసులు ఇబ్బందిపడుతున్నారు.



**అతలాకుతలం**

వారం రోజులుగా యుద్ధంతో పశ్చిమాసియా అతలాకుతలం అవుతోంది. క్షిపణులు, బాంబులు, డ్రోన్ల దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. 100 గంటల్లో ఇరాన్ లోని 750కిపైగా ప్రాంతాలపై ఇజ్రాయెల్ అమెరికా బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్ లోని దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణి కేంద్రాలపై ఇజ్రాయెల్ అమెరికా దాడులు చేయగా, టెహ్రాన్ సహా ఇతర నగరాలపై ఇజ్రాయెల్ అమెరికా సైన్యాలు విరుచుకుపడ్డాయి. హెజ్ బొల్లా మిలిటెంట్లపై ఇజ్రాయెల్ అమెరికా భీకర దాడులకు దిగే అవకాశం కనబడుతోంది.

**చర్చలకు సిద్ధం - ఇరాన్ అధ్యక్షుడి కీలక ప్రకటన**

కొన్ని దేశాలు మధ్యవర్తిత్వం కోసం ముందుకు వస్తున్నాయని, అయితే యుద్ధం ప్రారంభించిన వారే చర్చల ప్రతిపాదన జరపాలని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ అన్నారు. కొన్ని దేశాల చర్చలప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.

**యుద్ధంపై.. ట్రంప్ సంచలన ప్రకటన**

ఎలాంటి షరతులు లేకుండా ఇరాన్ లొంగిపోవాలని, అప్పుడు చర్చల గురించి ఆలోచిస్తామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ కు లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఆ దేశంలో ప్రభుత్వమార్పు జరగాలన్నారు.

# సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

(మొదటిపేజీ తరువాయి)

జితేందర్ నాయక్(939), దీపక్ శర్మ(951)

**పోస్టుల వారీగా ఖాళీల వివరాలు**

ఈ ఏడాది మొత్తం 1087 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రాగా, కేటగిరీల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి: ఐఏఎస్ 180 పోస్టులు (జనరల్74, ఓబీసీ 47, ఎస్సీ28, ఎస్టీ13, ఈడబ్ల్యూఎస్ 18) ఐపీఎస్ 150 పోస్టులు (జనరల్60, ఓబీసీ 42, ఎస్సీ22, ఎస్టీ 11, ఈడబ్ల్యూఎస్ 15) ఐఎఫ్ఎస్ (భారత విదేశీ సేవ) 55 పోస్టులున్నాయి. ఇతర కేంద్ర సర్వీసుల్లో గ్రూప్ 'ఎ'లో 507, గ్రూప్ 'బి'లో 195 పోస్టులు ఉన్నాయి.

**సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపిన సీఎం**

యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విజేతలను సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వంసింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న వారిలో 20 మంది సివిల్స్ కు ఎంపికవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి ఉద్యోగి కుమార్తె జి. సృజనకు ఆల్ఇండియా స్థాయిలో 55 ర్యాంకు సాధించారు. సివిల్స్ విజేతలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు.

**రాష్ట్రానికే గర్వకారణం : టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్**

సివిల్స్-2025 తుది ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు విశేష ప్రతిభ కనబరిచి దేశవ్యాప్తంగా మంచి ర్యాంకులు సాధించడం ఆనందకరమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విజయం సాధించిన అభ్యర్థులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పట్టుదల, కృషి, లక్ష్య సాధన పట్ల నిబద్ధతతో తెలంగాణ యువత సివిల్ సర్వీసెస్ వంటి అత్యున్నత పరీక్షల్లో సత్తా చాటడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. సివిల్స్ సాధించే లక్ష్యంతో సిద్ధమవుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని అమలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైన ఆర్థిక మద్దతు అందిస్తూ వారి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన 202 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామని గుర్తుచేశారు. ఈ సహాయం పొందిన అభ్యర్థుల్లో 51 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కావడం, వారిలో 20 మంది తుది ఫలితాల్లో మంచి ర్యాంకులతో విజేతలుగా నిలవడం గర్వకారణమన్నారు..

**సివిల్స్ లో 20 మంది రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం లబ్ధిదారులు**

**విజేతలను అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్, మహా: ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్ 2025 తుది ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ లో తెలంగాణ యువత రాణించాలన్న లక్ష్యంతో సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద ఆర్థిక చేయూత అందుకున్న 20 మంది అభ్యర్థులు తుది ఫలితాల్లో విజేతలుగా నిలవడంపై ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ యువత ఆకాంక్షలను సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. సింగరేణి ఉద్యోగి జి. రాజేశం కుమార్తె జి. సృజన జాతీయ స్థాయిలో 55వ ర్యాంకు సాధించడంపై సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ పథకం కింద ఈ ఏడాది 202 మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులు అయిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. వీరిలో 51 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. వారికి మరో లక్ష రూపాయల చొప్పున ఆర్థిక చేయూత అందించగా.. వారిలో ఈ రోజు ప్రకటించిన ఫలితాల్లో 20 మంది విజేతలుగా నిలిచారు. గత ఏడాది ప్రారంభించిన పథకంలో తొలుత 140 మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి సాయం అందించగా.. వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారు.

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సింగరేణి సంస్థ ఆర్థిక సహాయం పొంది సివిల్ సర్వీసెస్ 2025 తుది ఫలితాల్లో విజేతలుగా ఎంపికైన 20 మందిలో 10 మంది ఓబీసీ అభ్యర్థులు, నలుగురు ఎస్టీ అభ్యర్థులు, ముగ్గురు చొప్పున ఎస్సీ, జనరల్ కేటగిరీ అభ్యర్థులు ఉండటం విశేషం. మొత్తం మీద 16 మంది పురుష అభ్యర్థులు, 4 మంది మహిళా అభ్యర్థులు విజేతలుగా నిలిచారు.

అత్యధికంగా రంగారెడ్డి నుండి ఐదుగురు, మేడ్చల్ మల్కాజగిరి మరియు వరంగల్ అర్బన్ నుండి ముగ్గురు చొప్పున ఎంపిక కాగా ములుగు, నల్గొండ, పెద్దపల్లి, సూర్యాపేట, జగిత్యాల, జనగాం, భూపాలపల్లి, మహబూబ్ నగర్, మెదక్ జిల్లాల నుండి ఒక్కొక్కరు ఎంపిక అయ్యారు.



# సీఎంగా నారా లోకేశ్

**ఉగాది తర్వాత ముహూర్తం**

**ఉపప్రధానిగా బాబు**

**అమరావతి, మహా:** నితీష్ కుమార్ సీఎం పదవికి గుడ్ బై చెప్పి అనూహ్యంగా జాతీయరాజకీయాలకు వెళ్తుండడంతో, ఏపీలో కూడా ఇదే సీన్ రిపీట్ అవుతుందంటూ ప్రత్యర్థిపార్టీలతో పాటు పలు మీడియాసంస్థలు డిబేట్లు చేస్తున్నాయి. చంద్రబాబు ఉపప్రధానిగా, నారా లోకేష్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారన్న చర్చ జరుగుతోంది. టీడీపీ వర్గాలు దీనిని ఖండించడం లేదు. ఉగాది తర్వాత నారా లోకేష్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఖాయమని, ఇటీవల చంద్రబాబు పవన్ కల్యాణ్ భేటీలో ఇదే జరిగిందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. అయితే అంతకు ముందు నుండే దీనిపై చర్చలు మొదలయ్యాయి. చంద్రబాబు అధికారంలో ఉండగానే లోకేష్ కు పగ్గాలప్పగించి, తీర్చిదిద్దుతారన్న టాక్ నడుస్తోంది. లోకేష్ రాజకీయంగా ఇపుడు ఎంతో పరిణతితో కనిపిస్తుండగా, క్యాడర్ అంతా లోకేష్ కు ప్రమోషన్ కోరుకుంటున్నారు. తమను బాగా చూసుకుంటాడన్న నమ్మకం కూడా ఏర్పడింది. ఈ ప్రతిపాదన నిజంగా ఉందా.. గతంలో తెలంగాణలో కేటీఆర్ సీఎం అవుతున్నారంటూ జరిగిన ప్రచారం లాంటిదేనా? అన్నది చూడాలి.

# మూసీ చుట్టూ నైట్ టూరిజం

(మొదటిపేజీ తరువాయి)

శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. నైట్ టూరిజంకు శ్రీకారం చుడుతున్నాం. ఈ ప్రాజెక్టులో భూములు కోల్పోయే వారికి ఆయా నియోజకవర్గాల్లోనే ప్రభుత్వ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం. గొప్ప గొప్ప చారిత్రక కట్టడాలతో ప్రపంచంలోనే అందమైన నగరంగా హైదరాబాద్ విలసిల్లింది. అలాంటి హైదరాబాద్ మహా నగరం చెత్త చెదారంతో నిండిపోయిందన్న వరకు తెచ్చారు. ఇప్పుడు హైదరాబాద్ను తిరిగి అద్భుతంగా తీర్చిదిద్దాలనుకుంటే కొందరు అడ్డుకుంటున్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతాం. శంషాబాద్ ప్రాంతం బుల్లెట్ ట్రెయిన్ హబ్ గా మారనుంది. బెంగుళూరు, అమరావతి, చెన్నైలకు ఇక్కడి నుంచే బుల్లెట్ ట్రెయిన్ సౌకర్యాలు రాబోతున్నాయి. దాదాపు అన్ని అనుమతులు వచ్చాయి. ట్రంప్, ఎలాన్ మస్క్ లకు సంబంధించిన సంస్థలు ఇక్కడికి రాబోతున్నాయి. ప్రపంచంలోనే గొప్ప నగరాన్ని ఇక్కడ నిర్మిస్తున్నాం. ఇది ప్రారంభమే. ప్రపంచంతోటి పోటీ పడే అభివృద్ధి ఇక్కడ జరుగుతుంది" అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి , కొండా విశ్వేశ్వర్ రెడ్డి , శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి , శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ , మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అప్పుడు వైఎస్.. ఇప్పుడు రేవంత్

**కాంగ్రెస్ పై పట్టు సాధించడంలో అసాధ్యులు**

**పార్టీని గుప్పిట్లో పెట్టుకోవడంలో సఫలమైన నేతలు**

**వేం నరేందర్ రెడ్డి ఎంపికతో నిరూపణ**

**రేవంత్ మార్క్ పాలిటిక్స్ అంటున్న కాంగ్రెస్ శ్రేణులు**



**హైదరాబాద్, మహా :** కాంగ్రెస్ అంటే గ్రూపు రాజకీయాలు, అసమ్మతి గళాలు, ఎవరు ఎప్పుడు ఎవరికి వెన్నుపోటు పొడుస్తారో తెలియని పరిస్థితి. ఇది ఒకప్పటి పరిస్థితి. ఇప్పుడు అంతా ఒకే నేత పెత్తనం. ఆయనే పార్టీ, పార్టీనే ఆయన. తెలంగాణ కాంగ్రెస్ లో ప్రస్తుతమున్న పరిస్థితి ఇది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన స్వల్ప కాలంలోనే రేవంత్ రెడ్డి పార్టీని తన గుప్పిట్లోకి తెచ్చుకోవడంలో సఫలమయ్యారు. కీలక పదవులన్నీ తన కనుసన్నల్లోనే భర్తీ అయ్యేలా చూసుకుంటున్నారు. ఢిల్లీలోని అధిష్టానం వద్ద తన మాటే శాసనమని ఆయన నిరూపించుకుంటున్నారు. కేవలం పాలనకే పరిమితం కాకుండా, పార్టీ అంతర్గత వ్యవహారాలపై పూర్తి స్థాయి పట్టును రేవంత్ రెడ్డి సాధించారు. తద్వారా ఒకప్పుడు రేవంత్ నాయకత్వాన్ని వ్యతిరేకించిన సీనియర్లు సైతం ఇప్పుడు ఆయన కనుసన్నల్లో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎవరైనా వ్యతిరేక గళం వినిపిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్న హెచ్చరికను రేవంత్ తన వ్యూహాల ద్వారా స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ పార్టీలో నేనే హైకమాండ్ అనే స్థాయికి ఆయన ఎదిగారు, ఇది గత దశాబ్ద కాలంలో ఏ కాంగ్రెస్ ముఖ్యమంత్రికీ సాధ్యపడలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ గా, సీఎం గా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న పరిస్థితి తాజాగా కాంగ్రెస్ లో కనిపిస్తుంది.

**అసంతృప్త నేతలు వ్యూహం మార్చుకోవాల్సిందే**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి ఫైర్ బ్రాండ్ నేతలు కూడా ప్రస్తుతం రేవంత్ రెడ్డి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గతంలో విభేదాలు ఉన్నప్పటికీ, రేవంత్ సాధించిన రాజకీయ విజయం చూశాక, ప్రస్తుతానికి ఆయనతో కలిసి వెళ్లడమే శ్రేయస్కరమని వారు భావిస్తున్నారు. తెర వెనుక ఎన్ని ప్రయత్నాలు చేసినా, రేవంత్ వ్యూహాల ముందు అవి ఫలించడం లేదని అర్థం చేసుకున్న నేతలు ఇప్పుడు నిశ్శబ్దంగా ఉండటం లేదా రేవంత్ భజన వైపు మళ్లడం మినహా మరో దారి లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రేవంత్ రెడ్డి బలం కేవలం రాష్ట్రానికే పరిమితం కాలేదు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల వద్ద ఆయన సంపాదించుకున్న నమ్మకం అసాధారణం. రాష్ట్రం నుండి ఏ నిర్ణయం వెళ్లినా దానికి ఢిల్లీ ఆమోదముద్ర వేస్తుండటంతో, స్థానిక సీనియర్లు హైకమాండ్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేసే అవకాశాలు మూసుకుపోయాయి. వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సీటు దక్కడం అనేది రేవంత్ రెడ్డి ఢిల్లీ లాబీయింగ్ లో సాధించిన అతిపెద్ద విజయంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. సాధారణ కార్యకర్తల్లో రేవంత్ రెడ్డి పట్ల ఉన్న ఆదరణే ఆయనకు కొండంత అండగా నిలుస్తోంది. దూకుడుగా నిర్ణయాలు తీసుకోవడం, ప్రత్యర్థులను రాజకీయంగా దెబ్బతీయడంలో ఆయన చూపిస్తున్న చొరవ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. పార్టీని ఒక కార్పొరేట్ తరహాలో క్రమశిక్షణతో నడిపిస్తూనే, తనను వ్యతిరేకించే శక్తులను ఒక్కొక్కటిగా ప్రక్కకు తప్పుకోవాల్సిన పరిస్థితిని కల్పించారు. మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్ లో రేవంత్ శకం మొదలైందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికలు, తాజాగా ముగిసిన మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎదురులేని పార్టీగా ఎదగడంతో రేవంత్ కు మరింత ప్లస్ పాయింట్ గా మారింది. రాబోయే ఏ ఎన్నికలైనా, ఏ నిర్ణయమైనా రేవంత్ తీసుకునేదే తుది నిర్ణయంగా మారిందన్న సంతోషం పార్టీలో పెరిగింది. ఈ విషయాలన్నీ గ్రహించిన కాంగ్రెస్ లోని మిగతా నేతలు ఏదైతే ఏం పార్టీ పెరుగుతుంది ఇదే చాలు అనే పరిస్థితికి వచ్చారు. నిన్నటి వరకు రేవంత్ నాయకత్వంపై అధిష్టానం అయిష్టంగా ఉందన్న చర్చ కూడా ప్రస్తుతం కనుమరుగైంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో రేవంత్ అన్నీ తానై వ్యవహరిస్తుండటంతో రాబోయే కాలంలో పార్టీకి ఆయన అవసరం కీలకమవుతుందని, అధిష్టానం కూడా ఆయన వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్న అభిప్రాయంతో ఉన్న మిగతా నేతలు ఇప్పుడేం మాట్లాడినా చెల్లుబాటు కాదన్న అభిప్రాయంతో ఉన్నారు. ఏం మాట్లాడినా కార్యకర్తల ముందు చులకనవుతామన్న అభిప్రాయంతో ఉన్న నేతలు సర్దుకుపోదాం రండి అంటున్నారు.

# క్యూబా సంగతి చూస్తా..

**ట్రంప్ హెచ్చరిక**

**అనుకున్న దానికంటే వేగంగా ఇరాన్ పై దాడులు**

**మహా:** మొదట ఇరాన్ విషయం తేల్చిన తర్వాత క్యూబాపై దృష్టి సారిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. 2025 మేజర్ లీగ్ సాకర్ ఛాంపియన్స్ గా నిలిచిన ఇంటర్ మయామి జట్టుకు శ్వేతసౌధంలో ట్రంప్ ఘనంగా ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఇరాన్ పని ముగించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇజ్రాయెల్ తో కలిసి అనుకున్న దానికంటే వేగంగానే తమ దళాలు ఇరాన్ పై దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. వరుస దాడుల వల్ల ఇరాన్ సైనిక సామర్థ్యాలు కూడా భారీగా క్షీణించాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్, అమెరికాకు ఉన్నట్లు ఇరాన్ కు సమర్థవంత వైమానిక దళం లేదని అన్నారు. ఇప్పటికే ఇరాన్ నావికా దళాన్ని నాశనం చేశామని అన్నారు. మూడు రోజుల్లో 24 ఇరాన్ నౌకలను తుడిచి పెట్టడంతో ఇరాన్ అధికారులు కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. అణు ఒప్పందంపై చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తమతో చెప్పారని వెల్లడించారు. వారి విజ్ఞప్తిని తోసిపుచ్చామని, ఇప్పటికే ఆలస్యమైందని వారికి స్పష్టం చేసినట్లు ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఇరాన్ దౌత్యవేత్తలు తమకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమతో ఒప్పందం కోసం క్యూబా కూడా వేచిచూస్తోందని ట్రంప్ తెలిపారు. కానీ ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఇరాన్ పని ముగిసిన తర్వాత క్యూబా సంగతి చూస్తామని అన్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేమని వ్యాఖ్యానించారు. పశ్చిమాసియాలో తమ ఆపరేషన్ ముగిసిన తర్వాత అమెరికా విదేశాంగ విధాన ప్రాధాన్యతలలో పలు మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు.

# యూపీఎస్ సీ సివిల్స్ ఫలితాలు విడుదల

**అనూజ్ అగ్నిహోత్రి టాపర్**

**ఢిల్లీ, మహా :** భారత దేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్ పరీక్ష (యూపీఎస్ సీ సీఎస్ఈ 2025) తుది ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోటీ పడిన ఈ పరీక్షలో చివరకు అనుజ్ అగ్నిహోత్రి ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించి విజేతగా నిలిచారు. మొత్తం 1087 ఖాళీలకు గాను, యూపీఎస్సీ ప్రస్తుతానికి 958 మంది అభ్యర్థులను వివిధ సర్వీసులకు సిఫార్సు చేస్తూ జాబితాను ప్రకటించింది. జాతీయ స్థాయిలో సత్తా చాటిన టాప్ 10 అభ్యర్థులలో అనుజ్ అగ్నిహోత్రి మొదటి స్థానంలో నిలవగా, రాజేశ్వరి సువే రెండో ర్యాంక్, ఆకాంష్ ధుల్ మూడో ర్యాంక్ సాధించారు. 2025 ఆగస్టులో జరిగిన రాత పరీక్షలు (మెయిన్స్), ఆ తర్వాత 2026 ఫిబ్రవరిలో నిర్వహించిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ) ఆధారంగా ఈ తుది ఎంపిక జరిగింది. ఎంపికైన వారు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తో పాటు కేంద్ర ప్రభుత్వంలోని గ్రూప్ 'ఎ', గ్రూప్ 'బి' విభాగాల్లో ఉన్నత పదవులను అలంకరించనున్నారు.

**టాప్ 20 అభ్యర్థుల వివరాలు**

అనుజ్ అగ్నిహోత్రి (రోల్ నెం. 1131589)
రాజేశ్వరి సువే (4000040)
ఆకాంష్ ధుల్ (3512521)
రాఘవ్ ఝున్ఝున్ వాలా (0834732)
ఈషాన్ భట్నాగర్ (0409847)
జినియా అరోరా (6410067)
ఏ.ఆర్. రాజా మోహైదీన్ (0818306)
పక్షల్ సెక్రటరీ (0843487)
ఆస్థ జైన్ (0831647)
ఉజ్వల్ ప్రియాంక్ (1523945)
యశస్వి రాజ్ వర్ధన్ (1512091)
అక్షిత్ భరద్వాజ్ (0840280)
ఆన్య శర్మ (7813999), సురభి యాదవ్ (5402316)
సిమ్రన్ దీప్ కౌర్ (3507500)
మోనికా శ్రీవాస్తవ (0867445)
చిత్వాన్ జైన్ (0829589)
శృతి ఆర్ (5604518)
నిషార్ దిశాంత్ అమృతలాల్ (0105602)
రవి రాజ్ (6630448)



కొల్లూరు ఐనా ఈవెంట్ స్పేస్ లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కుమారుడు అల్లు శిరీష్ వివాహానికి హాజరై వధూవరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ నటుడు అల్లుఅర్జున్ ను ఆత్మీయంగా పలకరించారు.

# మాదిగ ఉపకులాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మహా :** మాదిగల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మద్దతిస్తూ అండగా నిలిస్తే మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అధికార దుర్వినియోగానికో మూటలు సంపాదించుకోవడానికో రాజకీయాల్లోకి రాలేదని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా, మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు పాల్గొన్నారు. : భవిష్యత్తులో మాదిగ, మాదిగ ఉపకులాల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరు బాధ్యతతో వ్యవహరిస్తేనే అనుకున్న న్యాయాన్ని చేయగలుగుతానని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలంటూ ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. పన్నుల సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. అట్టడుగు స్థాయిలో ఉన్న మాదిగ, ఉపకులాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. 'ప్రజా ప్రభుత్వంప్రగతి ప్రణాళిక' పేరుతో చేపట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధికి అందరూ ముందుండాలన్న సీఎం అందుకు విద్య కీలక పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందరూ చదువుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతిలోపు మాదిగల సమస్యలు తీర్చేందుకు నిధులిస్తామని, నివేదికలు సిద్ధం చేయాలని సీఎస్ కు రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంను మాదిగ కులాల నేతలు సన్మానించారు.పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవని చదువొక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి అని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేసేది మీరే అని మాదిగ ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తామని వివరించారు. గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందని, మాదిగలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలా మీ పిల్లలు మాత్యం రాజ్యాలు ఏలాలా అని బీఆర్ఎస్ అధినేతను ఉద్దేశించి విమర్శించారు. మాదిగల సమస్యలను పరిష్కారంపై నివేదికలు తయారు చేసి కార్యాచరణ సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహాను ఆదేశించారు.



# తమిళనాడు ఎన్నికల బరిలో త్రిష?

**చెన్నై సిటీ నుండి పోటీచేస్తుందని ప్రచారం**

**మహా:** త్రిష, విజయ్ దళపతి ఇటీవల చెన్నైలోజరిగిన ఒక వివాహ రిసెప్షన్ లో ఒకే కారులో జంటగా కనిపించిన సమయం నుండి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వచ్చే తమిళనాడు ఎన్నికల బరిలో త్రిష నిలవడం ఖాయమని చెబుతున్నారు. త్రిష.. టీవీకే పార్టీ నుంచి చెన్నైలో బరిలో ఉంటారని వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. త్రిష చెన్నై సిటీ నుండి, విజయ్ రూరల్ నియోజకవర్గం నుండి పోటీచేస్తారని ప్రచారాలు సాగుతున్నాయి.



# మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి దేశానికి విముక్తి

**అమిత్ షా**

**మహా:** దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్ గఢ్ లేదా తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశా కటక్ జిల్లాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు. దేశంలో శాంతి వాతావరణం నెలకొన్నప్పుడే ఆర్థిక వృద్ధి సాకారమవుతుందని షా చెప్పుకొచ్చారు. అదేవిధంగా, దేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరమని షా నొక్కి చెప్పారు. అయితే, ఆ బాధ్యతను సీఐఎస్ఎఫ్ సమర్థంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. మార్చి చివరికల్లా దేశానికి నక్సలిజం నుండి విముక్తి కల్పిస్తామన్నారు.

# గోదావరిలో ఇసుక దోపిడీపై ఆగ్రహం..

## పట్టా భూముల పేరుతో అక్రమ తవ్వకాలు.. ఇసుకాసురులకు అధికారుల అండదండలు..?
## అక్రమ మైనింగ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని.. అక్షర మహిళా మండలి డిమాండ్..

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం వద్ద గోదావరి నదిలో పట్టా భూముల పేరుతో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా లోతుగా తవ్వకాలు చేపడుతూ గోదావరిలో ఇసుక దోపిడీ జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం పంటలు పండుతున్న భూముల పేరుతో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇచ్చి అక్రమ దందాకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇసుక మేటలు కూడా లేని భూములకు అనుమతులు తీసుకుని గోదావరి నదిలో సుమారు 25 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరుపుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. సాంబాయిగూడెం వద్ద కొనసాగుతున్న అక్రమ ఇసుక ర్యాంపులను వెంటనే మూసివేయాలని, ఇందుకు అనుమతులు ఇచ్చిన రెవెన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గోదావరిలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను నిలిపివేయాలని కోరారు. అంతేకాకుండా గతంలో గోదావరిలో జరిగిన ఇసుక తవ్వకాలపై



కూడా విచారణ జరిపి జరిమానాలు విధించాలని ఆమె సూచించారు. ఈ విషయంపై టీజీఎండీసీ జిల్లా అధికారులు, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో వెంటనే స్పందించిన టూ టౌన్ పోలీసులు..

### బాధితుల వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అందజేసిన ఎస్ ఐ. వై. సైదులు..

**నల్లగొండ టౌన్, మహా :** ప్రజల భద్రతే ధ్యేయంగా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో నల్లగొండ పోలీసులు సరికొత్త ఒరవడిని చాటుతున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగే పనిలేకుండా నేరుగా వారి వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తూ భరోసా కల్పిస్తున్నారు. పట్టణంలోని పద్మా నగర్ కాలనీలో చోటుచేసుకున్న ఓ మైనర్ బాలిక కిడ్నాప్ ఉదంతంలో పోలీసులు స్పందించిన తీరు స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.పద్మా నగర్ కాలనీకి చెందిన ఓ మైనర్ బాలిక అపహరణకు గురైందన్న సమాచారం శనివారం డయల్ 100ద్వారా పోలీసులకు అందింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బాధితులు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. కానీ బాధితుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న పోలీసులు, ఎస్పీ ఆదేశాలతో నేరుగా వారి ఇంటికే చేరుకున్నారు.

**ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ అందజేత..**

టూ టౌన్ ఎస్సై వై. సైదులు తన సిబ్బందితో కలిసి బాధితుల నివాసానికి వెళ్లారు. అక్కడ వారి నుంచి వివరాలను సేకరించి అక్కడికక్కడే ఫిర్యాదును స్వీ



కరించారు. అనంతరం వెంటనే కేసు నమోదు చేసి (FIR) ప్రతిని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రజలకు తక్షణ సేవలు అందించడమే మా ప్రాధాన్యత. బాధితులు ఆందోళన చెందాల్సిన పనిలేదు అని ధైర్యం చెప్పారు.ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి బాలిక ఆచూకీ కోసం గాలిస్తున్నారు. త్వరితగతిన కేసును ఛేదించి, బాలికను సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరుస్తామని పోలీసులు భరోసా ఇచ్చారు. అత్యవసర సమయాల్లో ప్రజలు డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# జాతీయ సదస్సును ప్రారంభించిన జాకీరుల్లా

**నేలకొండపల్లి, మహా :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ను శుక్రవారం ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్లా ప్రారంభించారు. తొలుత సదస్సు కు సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్..ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు లో మొదటి రోజు వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. తెలంగాణ లో ఉన్న దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత ను వివరించారు. ఇలాంటి ` సదస్సు వలన విద్యార్థులకు



విద్యార్థి దశ నుంచి పరిశోధనల పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ పరంజ్యోతి, ప్రొఫెసర్స్ తోటకూర రమేష్, బానోత్రెడ్డి, సూర్యానారాయణ, మోహంతీ సదస్సు కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డాక్టర్. రమేష్, వెంకటేశ్వరరెడ్డి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామయ్య ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

### సీఐ వెంకటప్పయ్య

**మహా దుమ్ముగూడెం:** ఆపత్కాలంలో అండగా ఉంటు మండలంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎలమంచి సీతారామయ్య ట్రస్టు సేవలు ప్రశంసనీయమని దుమ్ముగూడెం సిఐ టి. వెంకటప్పయ్య కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని మాహదేవపురం గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధిత పూసం పొట్టయ్య కుటుంబాన్ని సీఐ పరామర్శించి వైయస్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో కుటుంబానికి నిత్యవసర వస్తువులు,సిఐ కుటుంబ పరిస్థితి చూసి 5000 నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు అధికంగా సంభవించే అవకాశం ఉందని జాగ్రత్తలు వహించాలని సూచించారు.



ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు మంటలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకొచ్చారని, సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్టు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు, వంశీకృష్ణ కోటేశ్వరరావు స్థానిక సర్పంచ్ లింగరాజు గుడ్ల రాంబాబు పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు ఉపసర్పంచ్ వరాలదేవి వీరభద్రం ధర్మయ్య రామకృష్ణ కాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మణుగూరు, మహా :** మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, న్యాయ వ్యవస్థలో కూడా మహిళల భాగస్వామ్యం రోజురోజుకు పెరుగుతుండటం శుభపరిణామమని భద్రాచలం ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శివ నాయక్ అన్నారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను సమర్థంగా అమలు చేయడం న్యాయవ్యవస్థ బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రత కాపాడడంలో న్యాయవాదులు కూడా కీలక పాత్ర పోషించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శుక్రవారం మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ ప్రత్యేకతను న్యాయవాదులు వివరించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్క



రించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ లావణ్య, బార్ ప్రధాన కార్యదర్శి చిర్ర రవికుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, న్యాయవాదులు బొమ్మ రామకోటయ్య, కందిమల్ల నరసింహారావు, జాడి చొక్కాయ, కె విజయ్, కొనుగోటి కిషన్ రావు, కె నగేష్ కుమార్, పోశం భాస్కరరావు, రామ్మోహన్ రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మహిళా న్యాయవాదులు శైలజ, సరస్వతి, కవిత, పద్మావతి, సావిత్రి, సునీత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆరుగురుకు తీవ్ర గాయాలు

- **కారు ను డీకొట్టి.....రెండు బైక్లు డీకొనటంతో ఘటన ఇంటర్ పరీక్షలు వ్రాసి వస్తుండుగా... ప్రమాదం**
- **ప్రభుత్వ హస్పిటల్ ఆర్తనాదాలు... రోధనలు**





**నేలకొండపల్లి, మహా:** ఇంటర్ పరీక్షలు వ్రాసి బైక్ లపై వస్తున్న విద్యార్థులు...కారు ను డీకొట్టి...రెండు బైక్ లు డీకొన్న ఘటన లో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనంతనగర్‌నేలకొండపల్లి గ్రామాల మధ్య మూలమలుపు వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. కోరట్లగూడెం కు చెందిన బచ్చలకూరి అభిరామ్, అమ్మగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి ఉదయ్.. ఆరెగూడెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ లు నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ సెకండ్ హియర్ పరీక్ష ను వ్రాసి బైక్ పై ఇంటికి బయలుదేరారు. అదే విధంగా సదాశివాపురం గ్రామానికి చెందిన యండ్రాతి విశాల్, జె.జశ్వంత్, కొంగర గ్రామానికి చెందిన పొట్టా ఆకాష్ లు అనంతనగర్ గురుకుల పాఠశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాసి బైక్ పై నేలకొండపల్లి కి బయలుదేరారు. రెండు బైక్ లు మూలుమలపు వద్దకు రాగానే...నేలకొండపల్లి నుంచి కారు కూసుమంచి వైపు వెళ్తుంది. కారు ను డీకొట్టి తప్పించే క్రమంలో రెండు బైక్ లు డీకొన్నాయి. దీంతో బైక్ లపై ఉన్న విద్యార్థులు ఎగిరిపడ్డారు. తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో బచ్చలకూరి అభిరామ్ పరిస్థితి విషమంగా ఉంది. మిగతా ఐదుగురు కూడ కాళ్లు, చేతులకు, తలకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు స్పృహకోల్పోవటంతో స్థానికులు పాకనాటి కన్నారెడ్డి, బచ్చలకూరి నాగరాజు తదితరులు సీపీఆర్ చేయటం, రక్తం కారకుండా గుడ్డలు చించి కట్టులు కట్టుటం. 108 వాహనం లోకి ఎక్కించి లాంటి అత్యవసర పనులు దగ్గర ఉండి సేవలు అందించారు. మానవత్వం ను చాటారు. క్షతగాత్రులను తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య. ఆయా పంచాయతీ సర్పంచ్లు పరామర్శించారు. పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలు, బంధువులు, స్నేహితులు. కాలేజీ సహచర ".విద్యార్థులు. స్థానికులు హస్పిటల్ కు రావటంతో హస్పిటల్ కిక్కిరిసింది. ఆర్తనాధాలు, రోధనలతో మారుమోగింది..

# దుమ్ముగూడెం పాఠశాలలో వీడ్కోలు సమావేశం


**మహా దుమ్ముగూడెం :** మండల పరిధిలోని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. సీఎం కప్పు పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలో ఉపా



ధ్యాయులతో వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నక్క వైస్ సర్పంచ్ బైరెడ్డి సతీష్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు రమణమ్మ గ్రామ పెద్దలు సీతారామారావు హుస్సేన్ అహ్మద్ రవీంద్ర కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులపై ఆగ్రహం

**మహా, దుమ్ముగూడెం :** ఇసుక లారీలతో పూర్తిగా ధ్వంసమైన భద్రాచలం చర్ల రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మొరపెట్టుకున్న ప్రజల విన్నపాలను అధికారులు ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు భాగంగా గుంతలను పూడ్చే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి పై ఉన్న గుంతలను మరమ్మత్తులు చేపడుతున్న పనులపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనులకు 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన అని తెలిపిన అధికారులు నాశిరకంగా పనులు చేపడుతున్నారని ప్యాచ్ వర్క్ పనుల్లో ఎటువంటి పరికరాలు లేకుండా తారు మిక్స్ తో పోసి వెళ్లిపోతున్నారని, రోలర్ తో పనులు చేపట్టకపోవడంతో ఈ మరమ్మతు



లు మళ్లీ గుంతలు ఏర్పడతాయని మండిపడ్డారు. రోడ్డు నిర్మాణంపై కాంట్రాక్టర్లు ప్రశ్నించగా నిర్లక్ష్యమైన సమాధానం తెలుపుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు దృష్టిసారించి రోడ్డు నిర్మాణ పనులు పటిష్టంగా నిర్మించాలని కోరారు.

# పరశురాం పరివార్ హిందూ సంస్థలో చేరికలు

**బూర్గంపహాడ్ మహా :** భూర్గంపాడు మండలం సారపాక లో పరశురాం పరివార్ హిందూ సంస్థ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ మేము సంస్థ ద్వారా మంచి మంచి ఆధ్యాత్మిక హిందూ కార్యక్రమాలను,స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు వెళ్తున్నామని, ఈ క్రమంలోనే కొంతమంది సభ్యులు మా కార్యక్రమాలకు ముగ్ధులై సంస్థలో జాయిన్ అవుతున్నారని, మునుముందు కూడా మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు. జాస్తి శివరాం, అన్నం అనిల్ కుమార్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఈ సంస్థ కార్యక్రమాలను చూస్తున్నామని, నేను కూడా ఆధ్యాత్మికంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటానని, ఈ కార్యక్రమాలు చేసేటప్పుడు మనకంటూ ఒక గుర్తింపు ఉండాలని, సంస్థ కార్య



క్రమాలకు ఆకర్షితుడిని అవటం వలన ఈ సంస్థలో జాయిన్ అయ్యానని తెలిపారు. సంస్థ సభ్యులను కలుపుకుంటూ కార్యక్రమాలలో ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం వ్యవస్థాపకులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ, పరశురాం పరివార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, సూరేపల్లి పవన్ కళ్యాణ్, దూర్వాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అందరిని భాగస్వాములు చేయండి

**నేలకొండపల్లి, మహా:** ప్రజా పాలన...ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వాములను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.




షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి. ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

# మణుగూరులో సామూహిక వివాహాలు

### 200 జంటలకు వివాహ మహోత్సవం..

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్నవరం గ్రామంలో ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా సారథ్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 200 మంది వధూవరులు వివాహ బంధంతో ఒకటయ్యారు. ఈ కార్యక్రమం మైసూరు అవధూత దత్త పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్తగూడెం నుండి వచ్చిన వేద పండితులు వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా వివాహాలు నిర్వహించి జంటలను ఆశీర్వదించారు.ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన 200 మంది వధూవరులు ఈ వేదిక ద్వారా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ కార్యక్రమానికి



మైసూరు కు చెందిన అవధూత దత్త పీఠం సంపూర్ణ సహకారం అందించిందని ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ సామూహిక వివాహాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రగతి కోసం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక: ఎంపీడీవో వివేక్ రామ్

**మహా దుమ్ముగూడెం:** అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని 37 పంచాయతీలలో శుక్రవారం సర్పంచుల ఆధ్వర్యంలో ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డబ్ల్యూ ఎల్ రేగుబల్లి గ్రామపంచాయతీలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులు పకడ్బందీగా అమలు చేస్తుందని పల్లెస్థాయి నుంచి రూపురేఖలు మార్చే దిశగా ఈ



ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదల తదితర లక్ష్యాలను పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో సింగరేణి సీఎండీ పర్యటన..

### బొగ్గు నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచనలు

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ మణుగూరు ఏరియాలో శుక్రవారం అధికారిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (పీ అండ్ పీ) కె వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు సంబంధిత అధికారులతో కలిసి పీకేఓసీ2, పీకేఓసీ4 ఉపరితల గనులను పరిశీలించారు.మొదట పీకేఓసీ2 గనిని సందర్శించిన సీఎండీ వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఓసీ2 క్వారీలో కోల్ బెంచ్‌ను సందర్శించి యంత్రాల పని తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. షావెల్స్ వంటి భారీ యంత్రాల పనితీరు, వాటి ద్వారా బొగ్గు లోడింగ్ చేసే విధానాన్ని పరిశీలించారు.తరువాత ఓసీ4 ఉపరితల గనిలో పని చేస్తున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. బొగ్గు నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు 202526 సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రక్షణ, నాణ్యతకు ప్రా



ధాన్యం ఇస్తూ లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మణుగూరు ఏరియా ఉత్పత్తి , ఉత్పాదకత, కొత్త ప్రాజెక్టు వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సిఎండీ కి వివరించినారు. ఈ పర్యటన లో జీఎం (సీడీఎన్) టి. శ్రీనివాస్, ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాసచారి, పీవో పీకేఓసీ ఎం. శ్రీరమేశ్, ఏజెంట్ కొండాపురం వేణుమాధవ్, పీవో ఎంఎన్జీఓసీ ఈ. శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఏఎస్‌వో వెంకటేశ్వరావు, ఏజీఎం (ఐఈ) ఎం. రాంబాబు, డీజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్, డివై సిఎంఓ డా. జ్యోతిర్మయి, ప్రాజెక్ట్ మేనేజర్ పీకేఓసీ సౌరభ్ సుమన్, మేనేజర్ పీకేఓసీ2 సురేశ్, మేనేజర్ ఓసీ4 రమణరెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బాలమేళాకు విద్యార్థుల ఎంపిక

**మహా,చర్ల:** చర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చర్లనందు ఘనంగా నిర్వహించిన చర్ల మండలం బాలమేళా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ ప్రారంభించారు .విద్యార్థులకు గుణవాత్మక విద్యను అందించుటకు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి కాంప్లెక్స్ స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు 1 నుండి 5 తరగతి వరకు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో తెలుగు ఆంగ్లము గణితం నుండి ఐదుగురు విద్యార్థులు చొప్పున కథలు చెప్పడంలో తరగతికి ఒకరు చొప్పున ఒకటి నుండి తొమ్మిది తరగతులకు 9 మంది విద్యార్థులను ఎంపిక చేయడం



జరిగినది. మండలంలోని అన్ని కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు బిసమ్మ మంజుల , హరి ప్రసాద్ పాల్గొని విజేతలకు మేమంటోలు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సిహెచ్ వేణుగోపాల్ , పి పద్మావతి డి. దేవమణి, డి. దారయ్య, ఏం రవి బాబు, జి వెంకటకృష్ణ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు సిఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# మణుగూరులో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట వేడుకలు..

- **మూడు రోజులపాటు యాగాలు, పూజా కార్యక్రమాలు..**
- **భారీగా విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న భక్తులు..**

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌లో శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.విగ్రహ ప్రతిష్టకు ముందుగా నిర్వహించిన యాగ కార్యక్రమాలలో వేద పండితులు వేద మంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగ కార్యక్రమాలను నిర్వహిస్తున్న వేద పండితులకు విగ్రహ దాత సందుపట్ల ఇంద్రారెడ్డి కంకణాలు కట్టి సత్కరించారు. అలాగే ప్రముఖులు హరిబాబు దంపతులు వేద పండితులను కంకణాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు యాగ కార్యక్రమాలను పరిశీలించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రతిష్టకు సిద్ధంగా ఉంచిన శ్రీకృష్ణ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ



హించారు. విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరిశీలించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్, మీసాల నరసింహారావు, రవి, బీజేపీ మండల నాయకుడు లింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యాగాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ANN తెలుగు

మహా పత్రిక

శనివారం, హైదరాబాద్

07-03-2026







# రెండు దశాబ్దాలు

## సీఎం కుర్చీని మడతపెట్టి..

# నితీష్.. బిహార్ కా షేర్

## భారత రాజకీయాల్లో వెరీ స్పెషల్

తను వదిలేసేదాకా.. కుర్చీ వదల్లే.. పదిసార్లు సీఎం.. నాలుగు సభల్లో ప్రవేశం

దేశ రాజకీయాల్లో అరుదైన రికార్డు .. 75 ఏండ్ల తర్వాత స్టేట్ పాలిటిక్స్ కు గుడ్ బై

(మహా ప్రత్యేకం)

సుశాసన్‌బాబు.. బీహారీలు నితీష్ ను ముద్దుగా పిలుచుకునే పేరు. నితీశ్ ఓ గొప్ప రాజకీయవేత్త.. రాజకీయ పరిణామాలు ఎలా మారుతున్నాయో ఆయన పసిగట్టినంతగా మరెవరికీ సాధ్యం కాదంటారు ఆయన మద్దతుదారులు. నితీశ్‌కు వృద్ధాప్యం మీద పడింది.. బ్యాలెన్స్ కోల్పోతున్నారు.. ఆయన ఓ పల్టూరామ్.. అధికారం కోసం ఎవరితోనైనా కలిసి నడుస్తారు.. అంటూ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలు చేసినా తన ఇమేజ్ ముందు ప్రభుత్వ వ్యతిరేకత జుజుబీ అంటూ తేల్చిపడేశారు. గతం కంటే అధికస్థానాలు సాధించి.. బీహార్ పీఠంపై ఠీవీగా కూర్చున్నారు. రెండుదశాబ్దాలుగా ఆయన కూర్చున్న సీఎం కుర్చీ ఆయన్ను వదల్లేదు. ప్రతిపక్షాలు ఎంత ఆరోపించినా ప్రజలు పదేపదే పట్టుబట్టి కూర్చోబెట్టారు. ఇపుడు ఆయనే.. కుర్చీని ఇహ.. చాలు అని వదిలేస్తున్నారు.

### నాలుగు చట్టసభలతో రికార్డు

బీహార్ రాజకీయాల్లో గత 2 దశాబ్దాలుగా నితీష్ కుమార్ దే ఏకఛత్రాధిపత్యం. బీహార్ రాజకీయాల్లో కులాలు, కూటములను ఆయన చదివినంతగా ఎవరూ చదవలేదు. కూటములను మార్చడంలో.. నితీష్ కుమార్ పీహెచ్‌డీ చేశారు. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి.. ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ అవపోసన పట్టేశారు. గత 20 ఏళ్లుగాబీహార్ ముఖ్యమంత్రి కుర్చీలో నుంచి లేవడం లేదు. అయితే అధికారంలో ఏ కూటమి అయినా ఉండనీ.. ఎన్నికల్లో ఏ పార్టీకి అత్యధిక సీట్లు వచ్చినా సరే.. ముఖ్యమంత్రి మాత్రం నితీష్ కుమార్ కావడం బీహార్‌లో ఆనవాయితీగా వస్తోంది. అయితే ఎమ్మెల్యేగా పోటీ చేయకుండానే ఎమ్మెల్సీ పదవితో నితీష్ కుమార్ సీఎం సీటులో కూర్చుంటూ వస్తున్నాడు. ఇపుడు స్వయంగా ఆయనే పదవిని వదులుకుంటున్నాడు. ఈనెల 16న నితీష్ రాజీనామా చేయనున్నాడని వినిపిస్తోంది.

## నితీష్ కుమార్ చేసిన కూటముల మార్పులు

2005 నుంచి సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో బీజేపీతో కలిసి ఎన్డీఏ కూటమిలోనే కొనసాగారు. కానీ 2013లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీని.. 2014 సార్వత్రిక ఎన్నికలకు ఎన్డీఏ తరఫున ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించడంతో నితీష్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో బీజేపీతో పొత్తును తెంచుకున్నారు. ఈ క్రమంలోనే 2015 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్ బంధన్ (ఆర్జేడీ, జేడీయూ, కాంగ్రెస్ పార్టీలతో) కలిసి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో ముఖ్యమంత్రి సీటులో నితీష్ కుమార్ కూర్చున్నారు. అయితే ఈ స్నేహం ఎక్కువ కాలం నిలవలేదు. 2017లో మహాఘట్ బంధన్‌లో కీలకంగా ఉన్న రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో కూటమి నుంచి బయటికి వచ్చి.. తిరిగి బీజేపీతో జత కట్టి ఎన్డీఏ మద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమిలో భాగంగానే పోటీ చేసి గెలిచి.. మళ్లీ సీఎం అయ్యారు. ఇక బీజేపీ తమ జేడీయూ పార్టీని బలహీనపరిచేందుకు ప్రయత్నాలు చేస్తోందంటూ నితీష్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో 2022లో ఎన్డీఏను వీడి.. తిరిగి కాంగ్రెస్, ఆర్జేడీలతో కలిసి మహాఘట్ బంధన్‌లో చేరి.. మరోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. 2022లో జాతీయ స్థాయిలో ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన నితీష్ కుమార్..ఇక ఎన్డీఏ వైపు చూసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని 2024 సార్వత్రిక ఎన్నికల్లో గద్దె దింపాలనే లక్ష్యంతో ఇండియా కూటమిని బలోపేతం చేసే ప్రయత్నాలు చేశారు. అయితే ఇండియా కూటమిలో సీట్ల పంపకం, పార్టీల మధ్య సమన్వయం లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నితీష్ కుమార్ 2014 లోక్‌సభ ఎన్నికల ముందు.. ఇండియా కూటమికి షాక్ ఇస్తూ.. తిరిగి ఎన్డీఏ గూటికి చేరారు. ఈ క్రమంలోనే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలోని బీజేపీ సొంతంగా మెజార్టీ స్థానాలు దక్కించుకోకపోవడంతో.. నితీష్ కుమార్ కింగ్ మేకర్ అయ్యారు. జేడీయూ మద్దతుతో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో భాగంగానే 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి మరోసారి సీఎం కుర్చీ నితీష్ కుమార్ దక్కించుకున్నారు.

### ప్రజానాడి తెలిసిన నేత

రాజకీయ నేతగా నీతీశ్‌ది వినూత్న శైలి. ప్రతి ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా ఆలోచిస్తారు. ఓసారి జంగల్‌రాజ్ నిర్మూలన అంటే, మరోసారి వెనుకబడిన వర్గాల సంక్షేమం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 125 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలుచేస్తున్న ప్రభుత్వం.. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రారంభించింది. రాష్ట్రంలోని మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేసింది. దీంతోపాటు ఉపాధిపై అధికంగా దృష్టిపెట్టిన అజెండాను ప్రకటించారు. ఇవన్నీ ఎన్డీఏకు కలిసొచ్చాయి. మరోసారి నీతీశ్ సీఎం పీఠం ఎక్కేందుకు బాటలు పరిచాయి.

### 75 వ బర్త్ డే సందర్భంగా...

మార్చి 1న 75వ పుట్టినరోజు జరుపుకున్న నితీష్ రాజకీయాల్లో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. 75 ఏండ్ల నితీశ్ కుమార్ ఇప్పటి వరకు 10 సార్లు బీహార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. 2015 నుంచి ఆయన బిహార్ సీఎంగా కొనసాగుతున్నారు. సైకిల్ , మద్య నిషేధం వంటి పథకాలతో ఆయన ప్రజల అభిమానం పొందారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చారు. స్వీయ నిర్ణయంతో 75ఏండ్ల తర్వాత రాష్ట్ర రాజకీయాలు వదిలేసినట్లు స్పష్టమవుతోంది. ఈ నెల 16న నితీష్ సీఎం పదవికి రాజీనామా చేసేఅవకాశాలున్నాయి.

### నాలుగు సభల్లో.. లాలూ రికార్డు సమం

బీహార్ లో ఓ రికార్డును లాలూ సెట్ చేశాడు. ఆ రికార్డును కూడా సమం చేయాలని నితీష్ డిసైడ్ అయ్యాడు. నితీష్ కుమార్ రాజ్యసభకు వెళ్లకపోతే, అతని కోరిక నెరవేరకపోయేది. లాలూ యాదవ్‌తో సమాన స్థాయిని చేరుకునేవాడు కాదు. లాలూ యాదవ్ కు శాసనసభ, శాసనమండలి, లోక్‌సభ,రాజ్యసభ సభ్యుడుగా చేసిన అనుభవం ఉంది. నితీష్ మూడు సభల్లోనూ అనుభవం ఉన్నప్పటికీ రాజ్యసభలో మాత్రం అడుగుపెట్టలేదు. రాజకీయాల్లో చివరి అవకాశంగా ఆయన రాజ్యసభను ఎంచుకున్నారు. లాలూ యాదవ్ లాగ, అతను పార్లమెంటు ఎగువ సభలో భాగం అవుతున్నాడు. రాజ్యసభకు వెళ్లడం ద్వారా, అతను ఇప్పుడు లాలూ యాదవ్ హోదాకు సమానం కానున్నాడు. నితీష్ కుమార్ రాజ్యసభలో అడుగుపెట్టిన తర్వాత, అతను కూడా నాలుగు సభల 'ప్రత్యేక క్లబ్'లో చేరతాడు. రాజ్యసభకు నామినేషన్ వేసిన నాలుగు సభల కోరికను నితీష్ స్వయంగా వెల్లడించాడు.



### తొలిసారి సీఎంగా నితీష్ కుమార్


మొట్టమొదటిసారిగా నితీష్ కుమార్.. 2000 మార్చి 10వ తేదీన బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే సరైన మెజార్టీ లేకపోవడంతో 7 రోజుల్లోనే రాజీనామా చేశారు. ఆ తర్వాత పూర్తి స్థాయి మెజారిటీతో 2005 నవంబర్ 24వ తేదీన మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఇక బీహార్‌లో 2014 మే 20వ తేదీన ముఖ్యమంత్రిగా జితిన్ రామ్ మాంఝీ ప్రమాణ స్వీకారం చేయగా.. 278 రోజుల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2015 ఫిబ్రవరిలో మళ్లీ ముఖ్యమంత్రి కుర్చీని ఎక్కిన నితీష్ కుమార్ ఇప్పటివరకు కొనసాగుతూనే ఉన్నారు. ఇటీవల ఎన్నికల్లో బీహార్ లో అద్వితీయ మెజారిటీ సాధించి మరోసారి కూటమిని అధికారంలోకి తెచ్చారు. ఇపుడు అనూహ్యంగా ఆరోగ్య కారణాల రీత్యా సీఎం పదవి నుండి వైదొలుగుతున్నారు.



### ఎన్నికల్లో పోటీ చేయకుండానే సీఎంగా కొనసాగింపు

ఇన్నేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న నితీష్ కుమార్.. ఎప్పుడూ ఎమ్మెల్యేగా పోటీ చేయకపోవడం గమనార్హం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన కొత్తలో 1977, 1980, 1985 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో హర్నాట్ నియోజకవర్గం నుంచి 3 పోటీ చేశారు. అందులో 1985లో మొట్టమొదటిసారి విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు.





# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**కారేపల్లి, మహా: కారేపల్లి :** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రూపొందిస్తున్న ప్రజా ప్రగతి ప్రణాళికతో పల్లెల రూపురేకలు మారనున్నాయని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం అప్పాయిదూడెం రేతు వేదికలో ప్రజాప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అధికారులు, ప్రజాప్రజాప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రణాళిక అమలు తర్వాత అంతకు ముందు అభివృద్ధి అనేది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గ్రామాల్లో కావల్సి అభివృద్ధి పనులకు యాక్షన్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దానికి నిధులు రప్పించే బాధ్యత తనదన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో సర్పంచ్ లు, కార్యదర్శులు ఇద్దరు కీలకమన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో గ్రామాల అభివ□ద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస రావు, దిశ కమిటీ సభ్యులు హేమలతబాలాజీ, సర్పంచ్ లు మేదరి వీరప్రతాఫ్,ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనివాస రావు, తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏవో బీ.అశోక్‌కుమార్, వైద్యాధికారి భూక్య సురేష్, ఏఈ నాగేంద్రబాబు, స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి..

**సిఐటియు జిల్లా నాయకులు అల్లీ దేవేందర్, సిహెచ్.ప్రవీణ్ కుమార్..**



**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు జిల్లా నాయకులు అల్లీ దేవేందర్, సిహెచ్. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొయినాబాద్ పురపాలక సంఘంలో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, మొయినాబాద్ పురపాలక సంఘానికి మంచి పేరు రావడం కోసం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ.. అనారోగ్యలపాలైన కార్మికులు పనిచేస్తున్నారని, కానీ మున్సిపల్ అధికారులు వారి సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని అన్నారు. కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని తెలిపారు. మొయినాబాద్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంగా కార్మికులు రెండు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలతో పాటు సబ్బులు, నూనెలు, ఈఎస్ఐ కార్డు, పిఎఫ్ నంబర్, షూస్, గ్లోజులు, నూతన యూనిఫార్మ్స్ ఇవ్వాలని మున్సిపల్ అధికారులను వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షులు రత్నం, అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణ, జగన్, నరసింహ, శ్రీకాంత్, రాజు, చెన్నయ్య, నరసింహ, వాటర్ మెన్స్, ఎలక్ట్రీషన్లు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**జూలూరుపాడు, మహా:**జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీ కార్యాలయంతో పాటు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం గురించి పరిశీలన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం మార్చి 6 నుంచి 10 వారాల పాటు ప్రతిష్టాత్మకంగా అమలకు శ్రీకారం చుట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక పథకం మండలంలో ప్రారంభం తొలి రోజు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరాలను ఎంపీడీఓ అజయ్ ను అడిగి తెలుసుకున్నారు. వెంట స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ తులసీరామ్, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా ఉన్నారు.

# మోడీ పాలనలో దిగజారిన దేశ ఆర్థికస్థితి

- **వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడుదాం**
- **మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**



**కారేపల్లి, మహా :** మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి దిగజారి పోతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య విమర్శించారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) ఖమ్మం డివిజన్ ప్రధమ మహాసభ కారేపల్లి మండలం టేకుల గూడెంలో అమరుడు లక్ష్మీనర్సునగర్ లో జరిగింది. కూరాకుల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈమహాసభలో గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రూపాయి విలువ రోజురోజుకు దిగజారి దేశం సంక్షోభం వైపు పరుగులు తీస్తుందన్నారు. ఆదాని అంబానీ లాంటి కుబేరులు మరింత సంపన్నులుగా మారిపోతూ పేదలు కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు, రైతాంగం, కార్మిక వర్గంపై బీజేపీ ప్రభుత్వం దాడిని ఎక్కిపెట్టిందని దానిని ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీల అమలు విస్మరిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు, హక్కుల కోసం పోరాటాలు చేద్దామన్నారు. అంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఖమ్మం డివిజన్ అధ్యక్షునిగా కూరాకుల నరసయ్య. ఉపాధ్యక్షులుగా చల్ల రాజు. ప్రధాన కార్యదర్శిగా కేలోతు పాపారావు, సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు, కోశాధికారిగా ఎస్.కె హుస్సేన్‌బీ తో పాటు 16 మందిని కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్, ఏఐపీకేఎంఎస్ నాయకులు చల్లా రాజు, రావుల నాగయ్య, మేక రామనాథం, పొట్లపల్లి క□ష్ణ, కొడెం సీతారాములు, గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి సరోజిని, అనసూర్య, సీత, సమ్మక్క, సత్తిరెడ్డి, సక్రు, రాము, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలను ఖండిస్తున్నాం

**రాఘవ కన్స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణ**

**రాజేంద్రనగర్ మహా ;** బిఆర్ ఎస్ మాజీ మంత్రులు బిఆర్ఎస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వాములోనే డెవలప్మెంట్ కు తీసుకున్న ఎన్ సిసి కంపెనీతో రాళ్లను తీసుకొని క్రష్ చేస్తున్నాం.రాఘవ కన్స్ట్రక్షన్ తో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యక్షంగా గాను పరోక్షంగా గాను ఎలాంటి సంబంధం లేదు. బిఆర్ఎస్ నాయకు ఆరోపణలు రాఘవ కన్స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఆయన శుక్రవారం బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలపై మీడియాతో మాట్లాడుతూ20222023 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఏ కు సంబంధించిన 100 ఎకరాల ప్రభుత్వ భూమి వేలంపాట వేయడం జరిగింది. డెవలప్మెంట్ కొరకు గత ప్రభుత్వం ఎన్ సిసి కంపెనీకి ఇవ్వడం జరిగింది. ఎన్ సిసి కంపెనీ డెవలప్మెంట్లో భాగంగా చదును చేసిన రాళ్ళను గుట్టలను కోత్వాల్ గూడలో డంప్ చేశారు. డంపింగ్ అయినా రాళ్లను క్రష్ చేస్తున్నాం. ఈ క్రషింగ్ చేస్తే అక్రమ మైనింగ్ చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. క్రెస్ చేసేది తిరుమల ఇండస్ట్రీ కంపెనీ. వారి దగ్గర నుంచి రాఘవ కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ మెటీరియల్ డంప్ చేసుకుంటుంది. అక్రమ మైనింగ్ మాఫియా అని రాఘవ కన్స్ట్రక్షన్ పై మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారు. క్రష్ చేసిన మెటీరియల్ ని ప్రజల అవసరాల నిమిత్తం రోడ్డు పనులకు వాడుతున్నాం అన్నారు. కొత్త (కాంగ్రెస్) ప్రభుత్వం వచ్చాక కొత్త ప్రాజెక్టు కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కు సంబంధించిన బిల్లులు చెల్లించే విషయంలో రాఘవ కన్స్ట్రక్షన్ పారదర్శకంగా చెల్లించింది. గత ప్రభుత్వంలో నార్సింగ్, వట్టినాగులపల్లి ఇతర ప్రాంతాల నుంచి రాళ్లను డంప్ చేసుకొని ఇతర పనులకు వాడుకోవడం జరుగుతుంది. నిరాధారమైన ఆరోపణలు కంపెనీ పైన చేయడం సరికాదు. న్యాయపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.



# స్వచ్ఛత దిశగా అడుగులు...

**శ్రమదానం చేసిన అధికారులు**

**ఆమనగల్లు, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అధికారులు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. అంతకుముందు వారు సమావేశమై ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై చర్చించి ప్రజాపాలన ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో కుసుమ, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ మాధవ్ రెడ్డి, ఏపీఎం నీరజ, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు సీమంతం..

**మొయినాబాద్ మహా:**మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లోగల రెండవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గర్భిణి స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు బాలింతలకు తల్లులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, రోజ్మేరీ, మాణెమ్మ, ఏఎన్ఎం ఝాన్సీరాణి, హై స్కూల్ చైర్ పర్సన్ మహేశ్వరి, ఆశావర్కర్లు సుకీర్త, సరిత, అంగన్వాడీ టీచర్లు కవిత, అమ, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫేర్ వెల్ డే

**విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ**



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం బాజుమల్లాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈసందర్భంగా చీమలపాడు పాఠశాల హెచఎం భూక్య మంగ్యానాయక్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని వితరణ చేశారు. వాటిని హైస్కూల్ హెచఎం వేణుమాధవ్ చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్బంగా వారు మార్చి 14న నుంచి జరిగే వార్షిక పరీక్షలకు ఎలాంటి భయం లేకుండా సన్నద్ధుకావాలని కోరారు. పరీక్షలంటే భయం వీడితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. మంచి మార్కులతో విజయం సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీత్యా, సామ్రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, మస్తాన్, లక్ష్మీనారాయణ, కనకరాజు, సిరాజ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన నినాదం..

**ప్రగతికి విద్యార్థులే వారధులు!**



**ఆమనగల్లు, మహా :**ఆమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ శ్రీపాదశర్వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించిప్రసంగిస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములైవిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి. జగదీశ్వర్ రెడ్డి,గోపాల్, రాజు, నవనీత, శ్రీవాణి మరియువిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతాజీని స్ఫూర్తిగా తీసుకోండి

**నేతాజీ స్ఫూర్తితో నవసమాజ నిర్మాణం.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**






**ఆమనగల్లు, మహా :** భావిభారత పౌరులైన విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపకులు,టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలోని గచ్చుబాయి రోడ్డులో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అదే క్రమంలో మిత్ర ఫౌండేషన్ టీం సుంకిరెడ్డికి శాలువాతో సత్కరించి నేతాజీ చరిత్ర పుస్తకాన్ని ఆయనకు బహుకరించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసంఅంకితం చేశారని, నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటి దేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారని,దేశం కోసం పనిచేయాలని, సమాజం హితం కోసం తమ వంతు కృషి చేయాలనీ సుంకిరెడ్డి అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం మిత్ర ఫౌండేషన్ జరిగే కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సహకారం ఉంటుందని ఆయన అన్నారు.

# శ్రీనును పరామర్శించిన మంత్రి పొంగులేటి



**కారేపల్లి, మహా :** కారేపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తొగరు శ్రీను ఇటివల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం సందర్భంగా జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. ఆసుపత్రిలో చికిత్స జరిగిన అనంతరం కోలుకున్న తొగరు శ్రీనును కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకున్నారు. శ్రీను యోగక్షేమాలు తెలుసుకోని రూ.10వేల ను అందజేశారు. తన యోగక్షేమాలు తెలుసుకోని ఆర్థిక సాయం చేసిన మంత్రి పొంగులేటికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

# మంచినీటి పైప్ లైన్ లీకేజీ సమస్య పరిష్కారం..

**స్వయంగా పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేయించిన కౌన్సిలర్ పల్లగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్..**



**మొయినాబాద్ మహా:** గత రెండు మూడు రోజుల నుండి మంచినీటి పైప్ లైన్ లీకేజీ అయ్యి రోడ్డుపై నీరు వృధాగా పారుతూ.. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయం తెలుసుకున్న 10వ వార్డు కౌన్సిలర్ పల్లగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్ వెంటనే స్వయంగా పరిశీలించి. మున్సిపల్ సిబ్బందితో వెంటనే మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పల్లగొల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్ మాట్లాడుతూ..వార్డులో మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు.. చర్యలు చేపడుతామని అన్నారు. వార్డు ప్రజలకు మంచినీటి సౌకర్యంతో పాటు స్తంభాలకు విద్యుత్ దీపాలు మురికి కాలువ శుభ్రం చేయుట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, మహా :**మండలంలో శుక్రవారంవైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృతంగా పర్యటించారు. తొలుత విశ్వనాథపల్లిలో వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం గేట్ కారేపల్లి లో మాజీ మండల అధ్యక్షులు తోటకురి పిచ్చయ్యను పరామర్శించి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస రావు, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, నాయకులు వీరన్న నాయక్, వాంకుడొత్ నరేష్ నాయక్, భూక్య రాంకిషోర్ నాయక్, బాణోత్ కోటి, గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు..

# వివిధ పరిశ్రమలో అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు నమోదు చేసుకోండి

**ఆర్ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి**



**బూర్గంపహాడ్ మహా :**ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. భద్రాచలం ( కృష్ణసాగర్) నందు ఐ.టి.ఐ. పాసైన అభ్యర్థులకు వివిధ పరిశ్రమలో అప్రెంటిస్ షిప్ శిక్షణ చేయుట కొరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా (నిర్వహించ బడుననీ ఆర్ ఐ టి ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క అప్రెంటిషిప్ మేళ కార్యక్రమానికి టి కే ఐ ఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చర్లపల్లి, మరియు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నాచారం కంపెనీ ప్రతినిధులు హాజరు కానున్నారనీ ఆయన అన్నారు.ఇందు నిమిత్తం ఐ.టి.ఐ. పాసైన అభ్యర్థులు ముందుగా www.apprenticeshipindia.in నందు వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపీని ఒక బయోడేటా ఫాంను మరియు తమ సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిసెషిప్ మేళాకు హాజరు కావలెనని ఆయన తెలుపుతూ భద్రాద్రి కొత్తగూడెం. జిల్లా లోని ప్రభుత్వ/ప్రైవేటు ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ మరియు పరిశ్రమల యాజమన్యులు తమ పరిధిలోని అప్రెంటిసెషిప్ ఖాళీల వివరాలతో 09032026 నాడు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. భద్రాచలం (కృష్ణసాగర్) నందు తప్పనిసరిగా హాజారుకావలనీ ఆయన కోరారు.

# డైరీ ఫామ్ ను సందర్శించిన కేంద్ర నీతి అయోగ్ కన్సల్టెంట్ ఉమాంగ్ కటోచ్. అసిస్టెంట్ కన్సల్టెంట్ నవనీత్



**బూర్గంపహాడ్ మహా :** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో గేదెల డైరీ ఫామ్ ను కేంద్ర నీతి అయోగ్ కన్సల్టెంట్ , ఉమాంగ్ కటోచ్. అసిస్టెంట్ కన్సల్టెంట్ నవనీత్ బృందం వారు డైరీఫామ్ ని శుక్రవారం నాడు సందర్శించినారు. అక్కడ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది. అక్కడ రైతులతో పశువుల పెంపకంలో పాటిస్తున్న ప్రమాణాలు వాటికి అందుతున్న వ్యాధిని వారణ టీకాల ప్రోగ్రాం,గురించి మరియు క్షేత్రస్థాయిలో అందుతున్నవైద్యం గురించి బ్రెడబుల్ పాపులేషన్ అభివృద్ధి కొరకు కృత్రిమ గర్భాధరణ చేయు విధానము రైతులకు సర్వీసు చేసే విధానము గురించి మండల పశు వైద్యులు డాక్టర్ రాజేంద్రని అడిగి తెలుసుకోవడం జరిగింది డాక్టర్ రాజేంద్ర వారు అడిగిన ప్రశ్నలకు అన్ని విషయాలు వివరంగా చెబుతూ ఇప్పుడు కృత్రిమ గర్భాధరణలో (స్టార్టెడ్ సెక్స్ సెమెన్) ఆడ దూడల వాడుతున్నామని వివరించడం జరిగింది. కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది డాక్టర్ రాజేందర్ గణేష్ టి. గోవిందరెడ్డి (ఎన్ హెచ్ ఏ ఆర్ సి) మరియు కిరణ్ పాల్గొనడం జరిగింది

# రేషన్ బియ్యం పట్టివేత

**ఇరువురి పై కేసు నమోదు**



**జూలూరుపాడు, మహా:** ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిలువ చేశారన్న సమాచారంతో జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధి మాచినేనిపేట గ్రామానికి చెందిన ఘనప నరసింహారావు, జూలూరుపాడు గ్రామానికి చెందిన కోమ్మినేని నాగేశ్వరరావు, అను ఇరువురు వ్యక్తులు గత కొంత కాలంగా మండల పరిసర ప్రాంత లబ్ధిదారుల వద్ద నుండి రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేసి, వాటిని మాచినపేట గ్రామ శివారులో గల నరసింహారావు కోళ్ల ఫారం నందు అక్రమంగా నిలువ చేసినట్లు తెలిపారు. వాటిని అవసరమైన వారికి ఎక్కువ రేటుకు అమ్మి ఎక్కువ మొత్తంలో లాభాలు పొందుతున్నారని అన్నారు. వీరు కొనుగోలు చేసిన రేషన్ బియ్యం కోళ్ల ఫారం నందు నిలువ చేస్తున్నారనే సమాచారంపై కోళ్ల ఫారం వద్దకు వెళ్లి 23 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు, ఒక ద్విచక్ర ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీన పరుసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ బియ్యం విలువ సుమారు 51 వేల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీలక్ష్మి తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- **ఇఫ్తార్ విందుకు క్యాంటీన్ కమిటీ మెంబర్ రామచందర్ పండ్ల పంపిణీ**
- **ముఖ్యఅతిథిగా హాజరైన ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు**



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి ఏరియా సింగరేణి కార్మికుల ప్రయోజనార్థం ఏర్పాటుచేసిన పీ.వీ నరసింహారావు గృహ సముదాయాలలో, నూతనంగా ఏర్పాటు చేసిన మసీదులో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో భాగంగా జే.వి.ఆర్ ఓ.సి క్యాంటీన్ నెంబర్ వి.రామచంద్రరావు ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదం మాటలకే పరిమితం కాకుండా సర్వ మతాల మనుషులు సోదర భావంతో మెరగాలని, విపత్తులు సంభవించినప్పుడు మనిషికి మనిషి సహాయం అందించుకోవాలని, మనుషులంతా మానవత్వంతో మెలగాలని కోరారు.

# మణుగూరు జామ మసీద్‌లో ఇఫ్తార్ విందు..

**హాజరైన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య**



**మణుగూరు, మహా :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మణుగూరు జామ మసీద్‌లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో డిసిసిబి డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుళ్లూరు బ్రహ్మయ్య పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా తుళ్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సోదర భావానికి ప్రతీక అని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం మాజీ ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, మసీదు పెద్దలు నూరుద్దీన్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# కొంగరకలాన్ లో "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"కు శ్రీకారం




## 99 రోజుల కార్యక్రమానికి ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని కొంగరకలాన్ లో, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ సర్కిల్ పరిధిలోని, కొంగరకలాన్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో కలిసి రోడ్లన్నీ శుభ్రం చేశారు. ఎమ్మెల్యే రంగారెడ్డి, అధికారులు నాయకులు గ్రామస్తులతో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం ఈ 99 రోజుల కార్యచరణ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఏఎంసి రమేష్, ఈసి శేఖర్ గౌడ్, ఎదుళ్ళ పాండురంగ రెడ్డి, భూపతిగళ్ల మహిపాల్, బాలరాజ్ గౌడ్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలు చేయాలి

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**మంచిర్యాల, మహా :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించినట్లు వెల్లడించారు.ఇందులో గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచల చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.



భూ భారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని ఆయన చెప్పారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో త్రాగునీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా వారిగా, శాఖల వారీగా పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన నివేదిక సిద్ధం చేసి ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పట్నంలో నేడు పర్యటించనున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, పోచారం గ్రామంలో, మున్సిపాలిటీలో ఎమ్మెల్యే రంగారెడ్డి పర్యటించి, "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా నేడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మహిళలకు ఇందిరమ్మ చీరలను, ఎమ్మెల్యే రంగారెడ్డి పంపిణీ చేయనున్నారు.




## కంది శ్రీనివాస రెడ్డిని అభినందించిన మంత్రి జూపల్లి

- పార్టీ ఆఫీస్ కు సొంత స్థలం కేటాయింపు
- భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ మహా :** తన సొంత స్థలంలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ఇందుకు తమ్ముడు అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డిని అభినందిస్తున్నట్టు ఉమ్మడిజిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ప్రజల కోసం తన వ్యాపారాలు పక్కన పెట్టి సేవలందిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో చాలా తక్కువ మెజార్టీతో ఓడిపోయినా ముందు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇలాగే ప్రజా సేవలో ఉంటూ ప్రజల అభిమానాన్ని పొందాలని ఆకాంక్షించారు.ఇలాంటి మంచి కార్యక్రమానికి తన చేతులతో పునాది రాయి వేయడం సంతోషంగా ఉందన్నారు.అంతకు ముందు కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బేల జైనథ్ మండలాల నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు తన సొంత స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మించనున్నట్టు తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పిలిచిన వెంటనే హాజరై భూమి పూజ చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ బుధవారం వారాంతపు సంత రోజున పార్టీ క్యాంపు ఆఫీస్ లో ప్రజా దర్బార్ పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అలాగే అన్నదానం కూడా చేస్తామన్నారు. ఇరు మండలాల ప్రజలు నాయకులు కార్యకర్తలకు తన క్యాంపు ఆఫీస్ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ ,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి వైస్ చైర్మన్ విలాస్ పాటిల్, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు, గోక గణేష్ రెడ్డి , రాందాస్ నాక్లే, ఫైజుల్లా ఖాన్, కోల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి


### పెన్ గంగా గెస్ట్ హౌజ్ వద్ద శాలువాతో సత్కారం.. పార్టీ స్థితిగతులపై చర్చ



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ,ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. శుక్రవారం పట్టణంలోని పెన్ గంగా అతిథి గృహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి పుష్ప గుచ్ఛమందించి స్వాగతించారు.శాలువాలతో సత్కరించారు.నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బట్టి సావర్గాం మహిళలు

### కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా :** బట్టి సావర్గాం గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బట్టి సావర్గాం గ్రామ సర్పంచ్ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, గణపతి రెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరేందుకు తరలివచ్చిన బట్టిసావర్గాం దుబ్బగూడ మహిళలకు పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. గ్రామ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో బట్టి సావర్గాంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమతమవుతందన్నారు.గ్రామ పంచాయతీలోప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేయాలని సర్పంచ్ కు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు అందరికి వచ్చేలా కృషి చేస్తానన్నారు. నేడు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ, మావల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కోసం మంత్రి జూపల్లికి విన్నపం

### వినతి పత్రమిచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ,ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మున్సిపల్ చైర్మన్ బండారు అనూష,ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం స్థానిక పెన్ గంగా వసతి గృహం వద్ద ఆయనకు మున్సిపల్ సమస్యలపై విన్నవించారు. ఆదిలాబాద్ మునిపల్ అభివృద్ధి కోసం 100 కోట్లను మంజూరు చెయ్యాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





## ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుల గృహ ప్రవేశంలో మంత్రి

**ఆదిలాబాద్ మహా :** నిరుపేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలంగాణా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన అన్నారు.శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా ఆయన మహాలక్ష్మి వాడను సందర్శించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు నాగుల నర్సమ్మ సంతోష్ ల నూతన గృహ ప్రవేశానికి ఆయన హాజరై దంపతుల చేత రిబ్బన్ కట్ చేయించి గృహప్రవేశం చేయించారు. అనంతరం దంపతులకు కంది శ్రీనివాస రెడ్డి కానుక అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య విద్య వృద్ధి కొరకు కృషి చేస్తాం

### పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, మహా :** వైద్య విద్య వృద్ధి కొరకు కృషి చేస్తానని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ, జగతీ దేవిలతో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు, డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో మూడు బస్సులను వైద్య విద్యార్థుల కొరకు సమకూర్చామని వివరించారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, బెల్లంపల్లి, రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ ప్రయాణికులకు అహ్లాదాన్ని కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ మధ్యనే మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపి, రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చామని చెప్పారు. విద్యారంగాన్ని పటిష్ట పరచడం కొరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కనిపించినట్లు స్పష్టం చేశారు. విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై అధికారులకు అవగాహన సదస్సు

### ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

### జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పై ఫోకస్

- సమర్ధవంతగా అమలు చేయాలన్న మంత్రి జూపల్లి
- ప్రజా ప్రతినిధులు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అధికారులతో సమీక్షా సమావేశం
- 99 రోజుల కార్యాచరణపై దిశానిర్దేశం



**ఆదిలాబాద్ మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో సమర్ధవంతంగా అమలు చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సీఎంఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కేసుల పురోగతి, వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 1015 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నిరాసక్తతను ప్రదర్శిస్తున్నారని, వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారని, దీంతో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన అన్నారు. దీంతో బాధితులకు సకాలంలో సాంత్వన లభించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను సకాలంలో ఆన్ లైన్ లో అందేలా చూడాలని చెప్పారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్ లైన్ లో అందుబాటులోకి తేవాలని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు. జిల్లాలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, రోడ్ల భద్రత, సురక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్లల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, విద్య, యువత-క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమాలను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమన్వయంతో అమలు చేసి ప్రజలకు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శాసనసభ్యులు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్ ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ధ్రువపత్రాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. అలాగే అంతిమ సఫర్ వాహనాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రజా ప్రతినిధులు కలెక్టర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**కుషాయిగూడ, మహా :** దమ్మాయిగూడ జంక్షన్ వద్ద మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. జవహర్ నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం, గత నెల 21వ తేదీ రాత్రి దమ్మాయిగూడ జంక్షన్ వద్ద జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో దమ్మాయిగూడకు చెందిన పర్లపెల్లి ఉదయ్ రాజ్ అనే వ్యక్తి మద్యం సేవించి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. ఈ కేసులో శుక్రవారం అతడిని కుషాయిగూడ కోర్టులోని ఐదవ స్పెషల్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయాధికారి శ్రీనివాస్ రావు విచారణ అనంతరం మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.



# నకిలీ పత్రాలతో భూమి ఆక్రమణ యత్నం

### ఇద్దరు అరెస్ట్

**కుషాయిగూడ, మహా :** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్యాల గ్రామం, సర్వే నంబర్ 71లో ఉన్న ప్లాట్ నం.71కు సంబంధించిన భూ వివాదంలో నకిలీ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారు సింగిరెడ్డి సంజీవ రెడ్డి మరియు అతని కుమారుడు సింగిరెడ్డి శశిధర్ రెడ్డి. వివరాల్లోకి వెళితే, లోతుకుంట, సికింద్రాబాద్ నివాసి మరియు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఇక్బాల్ చంద్ భాటియా (80) 1984 సెప్టెంబర్ 18న చెర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 71లో ఉన్న ప్లాట్ నం.71ను కొనుగోలు చేసి అప్పటి నుండి ఆ స్థలాన్ని శాంతియుతంగా అనుభవిస్తూ వస్తున్నారు. అయితే 2025 డిసెంబర్ 16న సాయంత్రం సమయంలో సంజీవ రెడ్డి అతని కుమారుడు శశిధర్ రెడ్డి ఆ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి పిర్యాదుదారుడిని దుర్భాషలతో దూషించి బెదిరింపులకు పాల్పడ్డారు. అదే విధంగా డిసెంబర్



17న మళ్లీ అక్కడికి వెళ్లి నిర్మాణంలో ఉన్న కంపౌండ్ గోడను ధ్వంసం చేసి బెదిరింపులకు దిగారు.ఈ విషయంపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సమయంలో నిందితులు "త్రిశూల్ ఎంక్లేవ్ లేఅవుట్" పేరుతో గ్రామపంచాయతీ అనుమతి ఉందని పేర్కొంటూ ఒక లేఅవుట్ పత్రాన్ని సమర్పించారు. అయితే పోలీసుల విచారణలో ఆ లేఅవుట్ పత్రం పూర్తిగా నకిలీ కల్పిత పత్రం అని తేలింది. భూమిని ఆక్రమించేందుకు ఉద్దేశపూర్వకంగా ఆ నకిలీ పత్రాలను తయారు చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 మార్చి 5న సంజీవ రెడ్డి, శశిధర్ రెడ్డిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

భూమి కొనుగోలు చేసే ముందు అసలు సేల్ డీడ్ను తప్పనిసరిగా పరిశీలించాలి.సంబంధిత పత్రాలను న్యాయ నిపుణుల వద్ద చూపించి సలహా తీసుకోవాలి. సర్వే నంబర్, లేఅవుట్ అనుమతులను సంబంధిత అధికారులతో ధృవీకరించుకోవాలి. రెవెన్యూ రికార్డులు, పంచాయతీ లేదా మున్సిపల్ అనుమతులను పరిశీలించాలి. తక్కువ ధరకు భూములు విక్రయిస్తామని చెప్పిన సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే సబ్ రిజిస్ట్రార్ లేదా రెవెన్యూ అధికారుల వద్ద వివరాలు చెక్ చేసుకోవాలి. ఎవరైనా నకిలీ పత్రాలు చూపిస్తూ భూములు విక్రయించడానికి ప్రయత్నించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని మల్కాజ్గిరి కమీషనరేట్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి: జనసేనపార్టీ

**హుజూర్ నగర్ మహా:** జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహందర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి మరియు తెలంగాణ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాలతో,రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మేకల సతీష్ రెడ్డి సూచనల మేరకు హుజూర్ నగర్ నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, షేక్ హాసన్ మియా ల ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లను కేటాయించాలని హుజూర్ నగర్ ఆర్ డి ఓ వెంకా రెడ్డి కి మరియు తహశీల్దార్ కు మున్సిపల్ కమిషనర్ కు వినతీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు సైదులు యాదవ్, హాసన్ మియా లు మాట్లాడుతూ గత 30,40, సంవత్సరాలు గా యస్ యస్ పి కాలవ కట్టల వెంబడి తాత్కాలిక నివాసలను ఏర్పరుచుకొని, ఎక్కడా సెంటు భూమి లేని, రోజు వారి కూలి పనులకు వెళ్తు, కదు పేదరికాన్ని అనుభవిస్తు జీవనం గడుపుతు



న్న ఈ పేద వాళ్ళందరికీ ఇళ్లను కేటాయించాలని నిష్పక్షపాతంగా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ప్రతి పేద వాడి సొంతయింటి కల నెరవేర్చాలని, వారికి న్యాయం జరిగేలా లబ్దిదారుల ఎంపిక చేయాలని ప్రభుత్వ అధికారులకు తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు ముకలపల్లి మట్టయ్య, లక్ష్మళ్ళ రమేష్, తోట ఆకాష్,లక్ష్మల్ల రాజేష్,కోడి మధు, సుధీర్, బండారు మహేష్ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాప్రాలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

**కుషాయిగూడ, మహా :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాప్రాలోని విజయ హై స్కూల్లో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్కు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా డ్రగ్స్కు సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

**కుషాయిగూడ, మహా :** మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ ఫేజ్-2 లో ఆల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ కార్యక్రమంలో భాగమవుతూ సోదరత్వం, సామరస్యానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీబ్, దంతూరి రాజు గౌడ్, మెరుపుల బాలరాజ్ గౌడ్ గారు, ఎస్వీ కిట్టు గారు, అన్వర్, విజయ్ రెడ్డి, జాని భాయ్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి, మహా:** వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శుక్రవారం బొమ్మలరామారం మండలం నాగినేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు... ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.

## ఎస్ ఎస్ సి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు కౌన్సిలింగ్

**హుజూర్ నగర్ మహా:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ పి నరసింహ ఆదేశానుసారం వచ్చే వారంలో పదో తరగతి పిల్లలకు వార్షిక పరీక్షలుఉన్నందున పిల్లలు ఆందోళన చెందకుండా,పరీక్షల దృష్ట్యా భయపడకుండా వారికీ భయం లేకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది మరియు నేరేడుచర్ల పోలీస్ తరపున పిల్లలకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమందరాజు స్థానిక ఎస్ ఐ



రవీందర్ మరియు స్కూల్ ప్రిన్సిపాల్ బట్టు మధు పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి 2వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు....ఆ తర్వాత మున్సిపల్ డోజర్ ప్రారంభించగా ,చైర్మన్ వాణి భారత్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులతో కలసి చీపురు పట్టి చెత్తను ఊడ్చరు.. తట్టను ఎత్తి చెత్తను ఆటోలో పోశారు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య..ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ.."ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగాలని ఈ కార్యక్రమం



ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన యాదగిరిగుట్టను నిర్మించగలమని చెప్పారు.ప్రతి వార్డులో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు...



## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రారంభించిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి, మహా:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా పరిశుభ్రత, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రజలందరూ భాగస్వాములై గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని బొమ్మల రామారం మండలం నాగినేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామం లో చేపట్టిన పరిశుభ్రత పనుల పై సంబంధిత అధికారులతో చర్చించారు. కలెక్టర్ గ్రామంలో పర్యటిస్తూ పరిశుభ్రత,పారిశుధ్యం పనులు గ్రామం లో పూర్తి స్థాయి నిర్వహించాలన్నారు. గ్రామంలో ప్రతి కాలనీ లో చెత్త లేకుండా శుభ్రం చేయాలన్నారు . మురికి కాల్వ లను, రోడ్డు లకు ఇరు వైపులా ఉన్న చెత్త ను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పరిశుభ్రమైన



త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులలో క్లోరినేషన్ చేపట్టాలన్నారు.వాటర్ ట్యాంక్ లు ప్రతి నెల క్లీన్ చేయాలన్నారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరానికి మార్చి నెల చివరి నెల కావడం తో ఇంటి పన్నులను వసూలు చేసి కూడా క్లియర్ చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శ్రీ రాములు, ఎంపీడీవో, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం : నీలం పద్మ, బీర్ల అనిత

**ఆలేరు, మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి సెక్రటరీ మౌనికలు హాజరైనారు ఈ సందర్భంగా నీలం పద్మ, బీర్ల అనిత మాట్లాడుతూ దేశంలో మహిళలందరినీ ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహిళాల అభివృద్ధికి. మహిళల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసి కృషి చేస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆరు గ్యారెంటీలు భాగంగా అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన తాజాగా దేశంలో ఎక్కడ లేని విధంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు సౌకర్యం. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అధికారంలో



కి రాగానే మహాలక్ష్మి పథకం 500 కి గ్యాస్ సిలిండర్ గృహ అవసరాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు మహిళా శక్తి పథకాల ద్వారా మహిళలతో క్యాంటీన్లను. పెట్రోల్ బంకులను పెట్టించడానికి ఆర్థిక సహాయం అందించిందని అతివల ఆర్థిక స్వలంబం ప్రజా ప్రభుత్వం లక్ష్య మనీ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివాసం ఉంటారని అన్నారు. ఇందిరా మహిళా శక్తి 2026 మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళలను కోటీశ్వరుని చేయడం తెలంగాణ రేవంతన్న ఆశమని ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

# ఇన్స్టా పరిచయం

### తల్లి బంగారం అమ్మేసి ప్రియుడికి ఖరీదైన బైక్ కొనిచ్చిన యువతి

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘటన.. విస్తుపోయిన పోలీసులు

**సిరిసిల్ల, మహా :** సోషల్ మీడియా పిచ్చిలో పడిపోతున్న యువత గాడి తప్పి తామేం చేస్తున్నారో తెలియని పరిస్థితిలోకి వెళ్ళిపోతున్నారు. చదువుకునే వయసులోనే ప్రేమ, పెళ్లిళ్లు అంటూ తప్పటడుగులు వేస్తూ ఒకరిని ఒకరు చూసుకోకుండానే ప్రేమలో పడిపోతున్నారు. తల్లిదండ్రులను తెలియకుండా అన్నీ సమర్పించేసుకుంటున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఓ యువతి చేసిన పని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇన్స్టా ప్రియుడి కేసం తల్లి బంగారాన్ని అమ్మేసి ఖరీదైన బైక్ కొనిచ్చిన యువతి ఘటన ఒకటి స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడితో యువతికి ఇన్స్టాగ్రామ్ వేదికగా పరిచయం ఏర్పడింది. కొద్దిరోజులకే ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే, ఆ యువకుడు యువతి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం మొదలుపెట్టాడు. తనకు ఖరీదైన స్పోర్ట్స్ బైక్ కావాలని అది కొనిస్తేనే మన ప్రేమ కొనసాగుతుందని సదరు యువకుడు యువతిని డిమాండ్ చేశాడు. ప్రియుడి కోరిక తీర్చడానికి తన దగ్గర అంత పెద్ద మొత్తంలో డబ్బు లేకపోవడంతో ఆ యువతి అడ్డదారి తొక్కింది. ఇంట్లో తల్లి దాచుకున్న బంగారు ఆభరణాలను తీసుకెళ్లి అమ్మి వచ్చిన డబ్బుతో ప్రియుడు కోరిన విలాసవంతమైన బైక్ను కొని గిఫ్ట్ కింద ఇచ్చేసింది. కొన్ని రోజుల తర్వాత ఇంట్లో ఉండాల్సిన బంగారం కనిపించకపోవడంతో తల్లి ఆందోళనకు గురైంది. ఇంట్లో వెతికినా ప్రయోజనం లేకపోవటంతో చివరకు ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కూతురిపై అనుమానంతో పోలీసులు విచారించగా అసలు విషయం చెప్పింది. తానే బంగారాన్ని కొట్టేసి తన ప్రియుడికి బైక్ కొనిచ్చినట్లు ఒప్పుకుంది. కన్నకూతురే ప్రియుడి కోసం ఈ పని చేసిందని తెలిసి ఆ తల్లి షాక్కు గురైంది. కూతురు చేసిన ఘన కార్యాన్ని తెలుసుకున్న గ్రామస్థులు, పోలీసులు ఆశ్చర్యపోవాల్సి వచ్చింది.

# చారిత్రక నిర్ణయం తీసుకున్న కర్నాటక ప్రభుత్వం

- మైనర్లకు నో సోషల్ మీడియా
- 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం
- అసెంబ్లీలో ప్రకటించిన సీఎం సిద్ధరామయ్య



**బెంగళూరు, మహా :** కర్ణాటక ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడటాన్ని పూర్తిగా నిషేధించినట్లు ప్రకటించింది. కర్ణాటక సీఎం సిద్దరామయ్య శుక్రవారం శాసన సభలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను అరికట్టడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిద్దరామయ్య మాట్లాడుతూ..'పిల్లలకు సోషల్ మీడియా ఒక వ్యసనంలా మారుతోంది. దీంతో మానసిక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒంటరిగా ఉండేందుకే ఆసక్తి చూపిస్తున్నారు, తల్లిదండ్రులతో సమయాన్ని గడప లేకపోతున్నారు. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే కర్ణాటక ప్రభుత్వం కూడా 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది' అని అన్నారు. ఆస్ట్రేలియా, కొన్ని యూరోపియన్ దేశాలు ఇప్పటికే ఇటువంటి నిషేధాలను అమలు చేస్తున్నాయి. అదే తరహాలో పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాల నుండి రక్షించడానికి కర్ణాటక ప్రభుత్వం ఈ అడుగు వేసింది. సోషల్ మీడియాలో పిల్లలు సైబర్ బుల్లీయింగ్, అనుచిత కంటెంట్, నిద్రలేమి వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తప్పుదోవ పట్టకుండా చూడటం తన బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలలను డ్రగ్స్ రహిత మండలాలుగా మార్చడంలో కూడా ఇది సహాయపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిషేధాన్ని ఎలా అమలు చేయాలనే దానిపై ఐటీ, న్యాయ, విద్యా శాఖలు కలిసి పనిచేస్తాయి. వయస్సు నిర్ధారణ కోసం కఠినమైన నిబంధనలను రూపొందించనున్నారు. అలాగే పాఠశాలల్లో "మొబైల్ వీడండి పుస్తకం పట్టండి" వంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## అస్సాంలో కుప్పకూలిన సుఖోయ్ యుద్ధవిమానం

### ఇద్దరు పైలట్లు మృతి


**మహా :** అస్సాంలో గురువారం సాయంత్రం భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధవిమానం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. ఈ ఘటనపై వైమానిక దళం విచారణ ప్రారంభించింది. ప్రమాదంలో మృతిచెందిన పైలట్లలో ఒకరిని అధికారులు ఆపరేషన్ సింధూర్ పైలెట్ పూర్వేశ్ దురాగ్కర్గ్ గా గుర్తించారు. ఈ ఘటన వైమానిక దళంలో విషాదాన్ని మిగిల్చింది. విమానం కుప్పకూలడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీఎం గారూ ... ఫ్లైఓవర్ సంగతి తేల్చండి

### రేవంత్ కు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** అంబర్పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 12 సంవత్సరాల మోడీ పాలనలో తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని, మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఫలితంగా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానమయ్యాయన్నారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో అంబర్పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఫ్లై ఓవర్ను నిర్మించిందని గుర్తుచేశారు. ఈ ఫ్లై ఓవర్కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని గుర్తు చేశారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఫ్లై ఓవర్ 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజా ఇబ్బందులను అప్పటి సీఎం కేసీఆర్ తో పాటు మీకు కూడా అనేకసార్లు తెలిపినా ప్రయత్నం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్ధిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపించి, సర్వీసు రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత జీహెచ్ఎంసీ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించటానికి సహకరించాలని కిషన్రెడ్డి కోరారు.

# వెయ్యిమంది డ్యాన్సర్లతో నమో రే



విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియన్ సినిమా 'నాగబంధం'. నభా నటేష్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అభిషేక్ నామా దర్శకత్వంలో ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని 'నమో రే' పాటను ఈ నెల 15న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ''అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని ప్రతిబింబించే భారీ సెట్లో ఈ పాటను చిత్రీకరించాం. ఆ నారాయణుడిని కీర్తిస్తూ సాగే ఈ ఆధ్యాత్మిక పాట ఈ చిత్రానికే ఓ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. వెయ్యి మంది డ్యాన్సర్స్ పాల్గొనగా, భారతీయ నృత్య కళల వైవిధ్యం, ఐక్యతను ప్రతిబింబించేలా అద్భుతమైన విజువల్‌తో ఈ పాట ఉంటుంది. జునైద్ కుమార్ - అభే సంగీత సారథ్యంలోని ఈ 'నమో రే' సాంగ్‌కు శ్రీహర్ష ఇమాని సాహిత్యం అందించగా, సింధుజా శ్రీనివాసన్, ఐశ్వర్య దారురి ఆలపించారు. నభా నటేష్, ఐశ్వర్యా మీనన్‌ల సాంప్రదాయ వేషధారణ, నటనతో ఈ పాట విజువల్ గ్రాండియర్‌లా ఉంటుంది'' అని యూనిట్ పేర్కొంది.





## సుశాంత్‌తో ప్రేమ ..

### గాసిప్స్ పై మీనాక్షి చౌదరి క్లారిటీ

ప్రస్తుతం టాలీవుడ్‌లో పెళ్లిళ్ల సందడి ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవల విజయ్-రష్మిక వివాహం వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అలాగే మార్చి 6న అల్లు శిరీష్– నయనిక రెడ్డి వివాహం జరగనుండటంతో సినీ వర్గాల్లో పెళ్లి వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇదే సమయంలో హీరోయిన్ మీనాక్షి చౌదరి వ్యక్తిగత జీవితంపై కూడా కొన్ని గాసిప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె వాటిపై స్పష్టత ఇచ్చారు. తన అందం, నటనతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించిన హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. ఆసక్తికర విషయం ఏమిటంటే, చాలా మంది నటీనటులు డాక్టర్ అవ్వాలని అనుకుని సినిమాల్లోకి వచ్చామని చెబుతుంటారు. కానీ మీనాక్షి మాత్రం నిజంగానే డెంటిస్ట్ చదివి తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టారు.మొదట మోడలింగ్‌తో కెరీర్ ప్రారంభించిన ఆమె, తర్వాత వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ సినిమాల్లో ముందుకు సాగారు. 2019లో వచ్చిన హిందీ సినిమా అప్‌స్టార్ట్స్ ద్వారా మొదటిసారి తెరపై కనిపించిన మీనాక్షి, 2021లో వచ్చిన ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఖిలాడీ, హిట్: ది సెకండ్ కేసు, గుంటూరు కారం వంటి చిత్రాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన లక్కీ భాస్కర్ ఆమెకు మంచి పేరు తెచ్చింది. అలాగే వెకంటేష్‌తో కలిసి చేసిన సంక్రాంతికి వస్తున్నాం కూడా మంచి విజయాన్ని అందుకుంది.తెలుగు మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఆమె పలు సినిమాల్లో నటించారు. ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో నాగ చైతన్య హీరోగా నటిస్తున్న 'వృషకర్మ' సినిమాలో మీనాక్షి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఆమె లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా, కొంతకాలంగా మీనాక్షి చౌదరి ఒక తెలుగు హీరోతో రిలేషన్‌లో ఉన్నారని గాసిప్స్ వినిపించాయి. ఆ హీరో మరెవరో కాదు సుశాంత్. వీరిద్దరూ కలిసి నటించినఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమా షూటింగ్ సమయంలో స్నేహం పెరిగి అది ప్రేమగా మారిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా స్పందించిన మీనాక్షి, వాటిని పూర్తిగా ఖండించారు. సుశాంత్‌తో తనకు ప్రేమ సంబంధం లేదని, అతను మంచి స్నేహితుడు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ విషయంపై గాసిప్స్ ఎక్కువ కావడంతో మీనాక్షి టీమ్ కూడా స్పందించి ఇద్దరూ కేవలం ఫ్రెండ్స్ మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది.

## రీల్స్ పేరుతో ఇలాంటి ఫోటోలా..

### రుక్మిణి వసంత్ ఫైర్

రుక్మిణి వసంత్‌కు కోపమొచ్చింది. చూడటానికి సాఫ్ట్ గా ఉన్నా ఈ బ్యూటీలో కట్టలు తెంచుకునే ఆవేశం కూడా ఉందన్నది తేటతెల్లమైంది. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు పరిశ్రమను కన్నడ బ్యూటీ ఆకట్టుకుంది. ప్రస్తుతం టాప్ హీరోల సరసన వరస అవకాశాలు దక్కించుకుంటూ ముందుకెళ్తుంది. ఇటీవల విడుదలైన 'కాంతార-చాప్టర్ 1' లోనూ యువరాణి పాత్రలో మెప్పించింది. ప్రస్తుతం పలు చిత్రాల్లో నాయకిగా నటిస్తున్న ఈమె రాంగ్ యాంగిల్ ఫొటోలను తీసే ఫొటోగ్రాఫర్లపై ధ్వజం ఎత్తారు. సాధారణంగా షూటింగ్స్‌లోనే, ఇతర కార్యక్రమాలలోనో సెలబ్రిటీలు కనిపిస్తే ఫొటోగ్రాఫర్లు తన చేతి నైపుణ్యానికి పని చెబుతుంటారు. ఇక సినీ కథానాయికలను అయితే వివిధ భంగిమల్లో ఫొటోలు తీయడానికి తెగ ఉత్సాహపడతారు.

కొందరైతే సొగసులను చిత్రీకరించి ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి వైరల్ చేస్తుంటారు. ఇలాంటి చర్యలు తప్పకాదు. అయితే హీరోయిన్లను రాంగ్ యాంగిల్‌లో ఫొటోలు తీసి రీల్స్ పేరుతో అన్ పాపులర్ చేసే ప్రైవేట్ ఫొటోగ్రాఫర్లతోనే సమస్య. ఇలాంటి విషయాలపైనే నటి రుక్మిణి వసంత్ మండిపడ్డారు. దీని గురించి ఆమె తన ఎక్స్ మీడియాలో పేర్కొంటూ నటీమణులను కించపరిచే విధంగా ప్రవర్తించే ఫొటోగ్రాఫర్ల చర్యలు ఖండించదగ్గవి అన్నారు.

ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోవడానికి తాము ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. తాను వృత్తిలో భాగంగా నటించడానికి వేస్తున్నామని, అదే విధంగా ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అలాంటి సమయాల్లో తమను రాంగ్ యాంగిల్ చిత్రీకరించే కొందరు ప్రైవేటు ఫొటోగ్రాఫర్ల చర్యలను తీవ్రంగా ఖండిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నటీమణులను కించపరిచే వారిపై చర్యలకూ వెనుకాడబోమని నటి రుక్మిణి వసంత్ అన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com